

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ కే. శ్రీధర్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త:

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నియమితులైన 2004 బ్యాచ్‌కు చెందిన కే. శ్రీధర్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిర్వచనంగా నిలుస్తూ ఏజెన్సీ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని, విధి నిర్వహణలో..

2లో..



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 15, నవంబర్ 2026 16 పేజీలు



పశుగ్రాస భద్రతకు కేంద్రం కార్యాచరణ!

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో :

వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. పశుగ్రాస కొరతను నివారించడం, పశుసంపదను సంరక్షించడం, గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమను బలోపేతం చేయడమే లక్ష్యంగా వి బి జి రామ్ జి పథకం కింద పలు అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోనూ ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తే పాడి రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది.

- ఉమ్మడి వరంగల్‌లో పాడి పరిశ్రమకు ప్రోత్సాహం
- వి బి జి రామ్ జి పథకం కింద పశుగ్రాస అభివృద్ధికి మార్గదర్శకాలు
- పశుగ్రాస సాగు, నిల్వ కేంద్రాలు, పచ్చిక బయళ్ల అభివృద్ధికి ప్రాధాన్యం
- పశువుల తాగునీటి కోసం నీటి తొట్టెల నిర్మాణానికి అవకాశం
- ఆరు జిల్లాల్లో ఏడాదికి 63.19 కోట్ల లీటర్ల పాల ఉత్పత్తి
- పథకాల అమలుతో పాడి రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం

2లో..

- కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్సను మరింత ఖర్చు తగ్గించి పేదలకు చేరువ చేయాలి
- క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించేలా ఆసుపత్రుల్లో సమర్థవంతమైన స్క్రీనింగ్ వ్యవస్థ ఉండాలి
- వైద్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వినికిడి లోపం ఉన్నవారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలి

నవంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో మెరుగైన చికిత్స అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఖరీదైన చికిత్సలను మరింత ఖర్చు తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు చేరువ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వైద్య రంగంలో నిరంతర పరిశోధనలు, వ్యాధుల మూలకారణాల గుర్తింపు, ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని..

16లో..



16లో..

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-కలెక్టర్ సత్యశారద

నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:

బాలలకు సమాన అవకాశాలు కల్పించి, వారి హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేటలోని సంజీవని బాలల సంరక్షణ కేంద్రంలో నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే బాలల వారోత్సవాలను శనివారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలలకు నాణ్యమైన విద్య, వైద్యం, పౌష్టికాహారం, రక్షణ కల్పించాలని సూచించారు. అనంతరం చిన్నారులతో కలిసి కోకో, కబడ్డీ తదితర పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. వైద్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి ఆర్డీవో ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారిణి..

పశుగ్రాస భద్రతకు కేంద్రం కార్యాచరణ!

మొదటి పేజీ తరువాయి..

ఏడాదికి 63 కోట్ల లీటర్లకు పైగా పాల ఉత్పత్తి..

ఉమ్మడి వరంగల్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పాడి పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ 2024-25 పాల ఉత్పత్తి అంచనాల ప్రకారం జనగాం జిల్లాలో 23.95 కోట్ల లీటర్లు, మహబూబాబాద్‌లో 10.82 కోట్లు, వరంగల్‌లో 11.22 కోట్లు, హనుమకొండలో 9.51 కోట్లు, ములుగులో 4.35 కోట్లు, జయశంకర్ భూపాలపల్లిలో 3.33 కోట్ల లీటర్ల పాల ఉత్పత్తి నమోదైంది. ఆరు జిల్లాల మొత్తం ఉత్పత్తి 63.19 కోట్ల లీటర్లుగా ఉంది. ఈ గణాంకాలు పాడి పరిశ్రమకు ఈ ప్రాంతంలో ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నాయి.

పశుగ్రాస అభివృద్ధికి ప్రాధాన్యం

పశువులకు ఏడాది పొడవునా నాణ్యమైన పచ్చిమేత అందుబాటులో ఉండటం అత్యంత అవసరం. పశుగ్రాసం కొరత ఏర్పడితే పశువుల ఆరోగ్యంతోపాటు పాల ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో వ్యక్తిగత రైతులు, గ్రామ సమూహాల ఆధ్వర్యంలో పశుగ్రాస సాగును ప్రోత్సహించడం, సామూహిక పశుగ్రాస వనరులు, పచ్చిక బయళ్లు, పశుగ్రాస నిల్వ కేంద్రాలను అభివృద్ధి చేయడం వంటి పనులకు కేంద్ర మార్గదర్శకాల్లో ప్రాధాన్యం కల్పించారు. నేల, నీటి వనరులకు అనుగుణంగా నేపియర్ గడ్డి, మొక్కజొన్న, జొన్న తదితర పశుగ్రాస పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ప్రయోజనం పొందవచ్చు.

పశువుల తాగునీటికి తొట్టెలు

వేసవిలో పశువులకు తాగునీరు అందించడం కూడా కీలకమే. గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టెల నిర్మాణం, మరమ్మతులు చేపట్టేందుకు పథకంలో అవకాశం కల్పించారు. గ్రామపంచాయతీల అవసరాలు, గ్రామసభ ఆమోదించిన అభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా పనులను చేపట్టవచ్చు. నీటి తొట్టెల నిర్మాణంతోపాటు వాటి నిర్వహణ, నీటి సరఫరాపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

అమలుపైనే రైతుల ఆశలు

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, పశుసంవర్ధక శాఖలు నవంబర్ 5న విడుదల చేసిన సంయుక్త మార్గదర్శకాల్లో పశుగ్రాసం, పశుసంవర్ధక మౌలిక సదుపాయాల పనులపై మొత్తం కార్యక్రమ వ్యయంలో కనీసం ఐదు శాతానికి క్రమంగా చేరేలా ప్రయత్నించాలని సూచించాయి. ఈ పనులను గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో చేర్చి, గ్రామసభ ఆమోదంతో అమలు చేయాల్సి ఉంటుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో పశుగ్రాస సాగుకు ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి, స్థానిక అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాల్సి ఉంది. పథకం మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలైతే పశుసంపద సంరక్షణతోపాటు పాడి రైతుల ఆదాయానికి కూడా తోడ్పాటు లభించనుంది.

జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ కే. శ్రీధర్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త నవంబర్ 14:



ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నియమితులైన 2004 బ్యాచ్‌కు చెందిన కే. శ్రీధర్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు నిర్వచనంగా నిలుస్తూ ఏజెన్సీ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని, విధి నిర్వహణలో ప్రజాసేవకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్



బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14:

భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఉపసర్పంచ్ ఉమా, వార్డు సభ్యులు కళింగ రెడ్డి, జానీ, బీరెడ్డి శ్రీనివాస్, తాటి జనార్దన్, పెద్ద బుజ్జి, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలి

గార్ల,నవంబర్14,ప్రభాతవార్త:

మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో మంచి నీటి ఏద్దడి నివారణకు ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి శాశ్వతంగా మంచి నీటి ఎద్దడి నివారించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణిలు డిమాండ్ చేశారు. పినిరెడ్డిగూడెంలో సుందరయ్య కాలనిలో బి.నరేష్ అధ్యక్షతన జరిగిన సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ మంచినీటి బావి ఉన్నప్పటికీ లో ఓల్టేజ్ కారణంగా మంచి నీటి సమస్య పదే పదే వస్తుందని, ట్రాన్స్ ఫార్మర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. పోచారం క్రాస్ రోడ్డు నుండి ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో మహిళలు వివిధ పనుల రిత్యా పట్టణాలకు వెళ్లి సుమారుగా అర కిలోమీటర్ దూరం వరకు చీకట్లో ఖాళీ నడకన ప్రయాణం చేయాల్సి వస్తుందని విద్యుత్ అధికారులు, పంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే ప్రధాన రోడ్డు కు ఇరువైపుల ఏపుగా పెరిగి వాహనాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మ లను తొలిగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఐటీడీఏ కోటాలో మంజూరైన ఐదు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలి అన్నారు. గ్రామం లో అవసరం ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, సుందరయ్య కాలనిలో సుమారుగా సంవత్సరం క్రితం తొలగించిన ట్రాన్స్ ఫార్మర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు చింత ఎల్లయ్య, శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, వార్డు సభ్యులు, శాఖ సభ్యులు గుగులోత్ సీతర్నా, బానోత్ ఝాన్సీ, బానోత్ నరేష్, యం.వెంకట్, మాజీ ఎంపీటీసీ వంగూరి పద్మ, శ్రీను, తదితరులు ఉన్నారు.



ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



గార్ల,నవంబర్14,ప్రభాతవార్త:

భారతదేశపు మొట్టమొదటి ప్రధాని, భారతరత్న, దేశ స్వాతంత్ర్య సమరయోధులు జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఏర్పాటు చేసిన నెహ్రూ జయంతి వేడుకలలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోతు పార్వతీహథిరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్రం సిద్ధించడం కోసం అహర్నిశలు కష్టపడి సుమారు 13యేండ్లు జైలు జీవితం గడిపి స్వాతంత్రం సిద్ధించాక భారతదేశపు మొట్టమొదటి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో పేదరికం నిర్మూలించుట కోసం వారు చేసిన కృషి గణనీయమైనదని వారు కొనియాడారు. ఈ జయంతి వేడుకలలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర అప్పయ్య, పంచాయతీ ఉపసర్పంచ్ మహమ్మద్ జరీనా రహీం ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపుల పృథ్వీరాజ్ నాయక్, గులగట్టు బాబు, ఉపందర్ రెడ్డి, ఏఎన్ఎంలు పార్వతీ, ఆశాలు, మర్రిగూడెం వార్డు సభ్యులు, స్థానిక ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీవేట వెంకటేశ్వర స్వామికి హుండీ బహూకరణ



గార్ల,నవంబర్14,ప్రభాతవార్త:

కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా మండల పరిధి మర్రిగూడెం గ్రామ సమీపాన ఏడుకొండల వెంకటేశ్వర స్వామి స్వయానా వేట మార్గాన వచ్చి స్వయంభుగా వెలసిన శ్రీ వేట వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి ఖమ్మం పట్టణ నాయుడుపేటకు చెందిన జలగం చంద్రయ్య వారి కుటుంబ సభ్యులు కలిసి కీర్తిశేషులు జలగం భారతమ్మ, జలగం రమేష్ ఉషశ్రీ,ల జ్ఞాపకార్థంగా శ్రీ వేట వెంకటేశ్వర స్వామివారి దేవాలయానికి హుండీని భక్తిపూర్వకంగా బహూకరించారు. శనివారం వారు ఆలయాన్ని సందర్శించి ఆలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా దర్శించుకుని ఆలయం దర్మకర్తల సంఘం సమక్షంలో హుండీ బహుకరించారు. పవిత్రమైన సేవా కార్యక్రమానికి సహకరించడం ఎంతో అభినందనీయమని ఆలయ చైర్మన్ అజ్మీర బన్సీలాల్ అన్నారు. శ్రీ వేట వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు దాతల కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు దాతల కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అజ్మీర బన్సీలాల్, వైస్ చైర్మన్ బానోత్ అర్జున, ఆలయ ధర్మకర్తల సభ్యులు పొలేపంగు నాగరాజు, ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్నేరు పాలేరు లింకు కెనాల్ రైతు వ్యతిరేకం



గార్ల,నవంబర్14,ప్రభాతవార్త:

మున్నేరు పాలేరు లింక్ కెనాల్ మున్నేరు పరివాహక ప్రాంత రైతులకు వ్యతిరేకమైనదని, రైతుల పొట్ట కొట్టే ఈ కాలువను తక్షణమే ప్రభుత్వం రద్దు చేయాలని రైతు రక్షణ కమిటీ కన్వీనర్ మూడ్ హరినాయక్, కో కన్వీనర్ శీలం శెట్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం కోర్టు సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మున్నేరు రైతు రక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మున్నేరు పాలేరు లింకు కెనాల్ మున్నేరు పరిహాక ప్రాంతం రైతులకు దీవెన నష్టం కలిగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్నేరు పరివాక ప్రాంతంలోని మహబూబాబాద్ బయ్యారం గార్ల, డోర్నకల్, కురవి,తదితర మండలాల రైతులకు ఈ లింకు కాలువ శాపంగా మారుతుందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు ప్రముఖ న్యాయవాది మున్నేరు రైతు రక్షణ కమిటీ గౌరవ న్యాయ సలహాదారు విశ్వ జంపాల, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారకరామారావు, టిఆర్ఎస్ మండల నాయకులు ముంగి రాములు, తాళ్లూరు అనిల్, లక్ష్మిశెట్టి శ్రీనాథ్, మున్నేరు రైతు రక్షణ కమిటీ కో కన్వీనర్లు యాకుబ్ ఆలీ, సోమ శ్రీకాంత్, భూక్య హనుమంతు, భానోత్ రమేష్, మూడు సురేష్, మూడు వాల్య, మూడు వీరన్న, మూడు రమేష్, మూడు అశోక్, మూడు భాస్కర్, బానోత్ గోపి, శివాజీ మూడు రాము, బాదావత్ గోపి, బాదావత్ సేవియా, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విశ్వవ్యాప్త విజ్ఞాన భాండాగారలు

-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి

మహబూబాబాద్ టౌన్,నవంబర్14,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, చదువుల తల్లి సరస్వతి దేవి, చాచా నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలు విశ్వవ్యాప్త విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశాలు మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని, సామాజిక స్పృహను పెంపొందించే విజ్ఞాన కేంద్రాలని అన్నారు. నేటి డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యతోనే సమాజంలో సమానత్వం, పుస్తక పఠనంతోనే విజ్ఞానం, విజ్ఞానంతోనే బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం మానవ జీవన విధానం (నాడు, నేడు) అనే అంశం మీద చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, లైబ్రేరియన్స్ జి.విజేందర్, రుద్రారపు వీరేందర్, మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, గుగులోత్ రమేష్,, 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు, , 2వ వార్డు కౌన్సిలర్ అంబాల శివకుమార్, అజ్మీరా సురేష్ నాయక్, చిదిరాల జ్ఞానేశ్వర్, నీరుటి లక్ష్మినారాయణ,మందుల రఘు, జీలుగుల భాస్కర్ యాదవ్, బల్లెం చంటి, గండు కార్తీక్, గ్రంథాలయ సిబ్బంది, భూలక్ష్మి, యాదమ్మ గ్రంథాలయ పాఠకులు అజయ్, శోభన్, గోపాల్ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్‌లో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు...

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

- ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు...

మహాదేవపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:



భారత తొలి ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మహాదేవపూర్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కట్కం అశోక్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజాస్వామ్య బలోపేతం, పారిశ్రామిక, విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన బలమైన పునాదులు వేశారని గుర్తుచేశారు. లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం నెహ్రూ చూపిన మార్గంలో నేటి తరం నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ హాసినబాన్, ప్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ విలాస్ రావు, మాజీ ఎంపీటీసీ సుధాకర్, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల శ్రీనివాస్, డైరెక్టర్లు కుంభం పద్మ, అశోక్, తన్నీరు రాఘవేంద్ర, కోట సమ్మయ్య, బుర్రి శివరాజ్, తడకల జగదీశ్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎజాజ్, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య, నాయకులు చేకూర్తి శంకరయ్య, చల్ల సమ్మిరెడ్డి, ధాగం సంతోష్, కుమ్మరి లక్ష్మయ్య, తలారి గట్టయ్య, కొయ్యల సత్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి భవనాలు ఎంతో దోహదపడతాయి..

- సర్పంచ్‌లు నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలని సూచన..

- రూ.10 లక్షలతో నూతన పీవో భవన నిర్మాణానికి భూమిపూజ..

మహాముత్తారం, నవంబర్ 14, ప్రభాతవార్త:



మండలంలోని రేగులగూడెం, స్థంభంపల్లి (పీకే), సింగారం గ్రామపంచాయతీలలో వి.జి.రామ్ జీ పథకం కింద రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన వీవో (విలేజ్ ఆర్గనైజేషన్) భవనాలకు శనివారం ఘనంగా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు భూక్య తిరుపతమ్మ, చీపురు రాజమల్లయ్య, బెల్లంకొండ సమ్మయ్యలు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, సభ్యులు సమావేశాలు నిర్వహించుకుని తమ కార్యకలాపాలను సమర్థవంతంగా కొనసాగించేందుకు వీవో భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామాభివృద్ధికి, మహిళా సంఘాల అభ్యున్నతికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, యమనపల్లి సర్పంచ్ అట్టెం రమేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం..

మొగుళ్లపల్లి, నవంబర్ 14,ప్రభాతవార్త:



మండలం లోని రంగాపూర్ గ్రామానికి చెందిన రత్న కుమార్ (28) అనే యువకుడు అదృశ్యమైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రత్న పైడి కుమారుడు కుమార్ వృత్తి కూలీ కుటుంబ కలహాల కారణంగా ఆగస్టు 5న ఉదయం 10 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు.బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి పైడి శనివారం మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 5.3 అడుగుల ఎత్తు, చామనఛాయ, గుండ్రటి ముఖం కలిగిన కుమార్ ఇంటి నుంచి వెళ్లేటప్పుడు లేత నీలం రంగు జీన్స్ ప్యాంటు, తెలుపు రంగు షర్టు ధరించి ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు.

గుండెపోటుతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని ఏలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొత్తూరి మణిరాజ్(39) శనివారం గుండెపోటుతో అకాల మరణం చెందారు. దీంతో ఆయన కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే వ్యక్తిగా వ్యక్తిగా మణిరాజ్ కు పేరు ఉంది. హైదరాబాదులో గుండెపోటుతో హఠాన్మరణం చందడం కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను, గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుడికి భార్య దీపిక, కూతురు, కుమారుడు, ఉన్నారు . ఆయన అంతక్రియలు ఆదివారం జరగనున్నాయి.

అతివేగంతో రెండు ఇసుక లారీల ఢీ

- మద్దులపల్లి వద్ద తప్పిన పెనుప్రమాదం..

మహాదేవపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం రెండు ఇసుక లారీలు ఢీకొన్నాయి. పలుగుల ఇసుక క్వారీ నుంచి ఇసుక లోడుతో వస్తున్న రెండు లారీలు మద్దులపల్లి మూలమలుపు వద్ద అతివేగంతో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లారీలకు నష్టం వాటిల్లినప్పటికీ, డ్రైవర్లకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మూలమలుపుల వద్ద ఇసుక లారీల వేగ నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై ప్రతిభ చాటిన వైనం..

- గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం..

- స్వయం పరిపాలన వేడుకలు

మహాదేవపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ కాన్సెప్ట్ పాఠశాలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం, స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారడం ద్వారా బోధనా విధానం, తరగతి గది నిర్వహణపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు.అనంతరం ఉత్తమంగా పాఠాలు బోధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

అడవిరంగాపురం కత్తులతో దాడి

- దాడిలో ఇరువురికి గాయాలు, పలువురిపై కేసు నమోదు

దుగ్గొండి, నవంబర్ 14, ప్రభాతవార్త:







చెత్త తెలగింపు విషయంలో స్వయాన సోదరులు కత్తులతో దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో శనివారం తెల్లవారు జామున జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బుడిమె దినేష్, బుడిమె శ్రీనివాస్‌లు స్వయాన సోదరులన్నారు. కాగా దినేష్ ఇంటిముందు పడిన చెట్ల ఆకులను తొలగించే విషయంలో ఇరువురి మధ్య వాగ్వివాదం నెలకొందన్నారు. ఈ క్రమంలో క్షణికావేశానికి లోనైన శ్రీనివాస్ తన సోదరుడు అయిన దినేష్‌పై కత్తితో దాడి చేయగా తలకు గాయాలయ్యాయన్నారు. ఇదే సమయంలో తండ్రిని కాపాడుకునేందుకు వచ్చిన కూతురు నావతపై శ్రీనివాస్ దాడి చేయగా గాయాలయ్యాయన్నారు. అలాగే ఇదే సమయంలో దినేష్ కూడా శ్రీనివాస్‌పై తన కర్రతో దాడి చేయగా చేతులు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరళించారన్నారు.

- స్థానికుల బయభ్రాంతులు...

తెల్లవారు జామునే సోదరులు దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనాన్ని రేకెత్తించింది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కలిసి ఉండాల్సిన సోదరులే ఇలా అనవసరమైన విషయంలో గొడవకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాల్సింది పోయి ఇలా పరస్పరం దాడులకు పాల్పడటం సరికాదంటున్నారు. కాగా విషయం తెలుసుకున్న ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో గ్రామానికి చేరుకొని పోలీసుబందోబస్తు నిర్వహించారు. ఇరు వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవలు పడటం మంచిది కాదన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుకోవాల్సి లేదంటే పోలిస్టేషన్‌ను ఆశ్రయించాలని, అంతేకాని గొడవలకు దిగితే పోలిస్ చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. చట్టాలను ఉపేక్షిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్

భూపాలపల్లి టౌన్, నవంబర్ 14,ప్రభాతవార్త: ఏఐటీయూసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న క్యాతరాజు సతీష్ న్యాయవాదిగా నమోదయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం (హైకోర్టు) ప్రాంగణంలో ఉన్న తెలంగాణ బార్ కౌన్సిల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ సామూల రాంరెడ్డి ఆధ్వర్యంలో క్యాతరాజు సతీష్ న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసి, తన పేరును నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ, న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీలో ఉంటూ కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పోరాడుతున్నానని గుర్తుచేశారు. ఇప్పుడు న్యాయవాద వృత్తిలోకి అడుగుపెట్టడం వల్ల కార్మిక చట్టాలపై మరింత లోతైన అవగాహన పెంచుకుని, వారికి న్యాయపరమైన అండదండలు అందించడానికి ఈ వృత్తి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చట్టపరంగా , ఉద్యమాల ద్వారా మరింత ఉధృతంగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

సుందరాజుపేటలో ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం...

– 70కిపైగా పశువులకు గర్భకోశ, పునరుత్పత్తి సమస్యలపై వైద్య సేవలు

కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త: మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధి సుందరాజుపేట గ్రామంలో పశుసంవర్ధక మరియు పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరం విజయవంతమైంది. కాటారం మండల పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పశువులకు వివిధ వైద్య పరీక్షలు, చికిత్సలు అందించారు.శిబిరంలో ఐదు పశువులకు గర్భధారణ సంబంధిత పరీక్షలు నిర్వహించి చికిత్స అందించగా, 60 నుంచి 70 పశువులకు గర్భకోశ, పునరుత్పత్తి సంబంధిత సమస్యలపై వైద్య సేవలు అందించారు. మరో 15 పశువులకు సాధారణ వైద్య చికిత్సలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ.. పశువులలో గర్భకోశ, పునరుత్పత్తి సమస్యలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స



చేయించుకోవడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, గర్భధారణ అవకాశాలు పెరిగి పశుపోషకులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రైతులు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోపాల్ మిత్ర సూపర్వైజర్ ప్రకాశ్ రెడ్డి, గోపాల్ మిత్ర శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్లు కిసాన్, రాజశేఖర్, ఎల్ఎస్ఏ రాజేందర్, సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి, రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.

మోదేడు గ్రామంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..

– 5 లీటర్ల అక్రమ గుడుంబా స్వాధీనం

– వాహనాల తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు

పలిమెల, నవంబర్ 14 ,ప్రభాతవార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని మోదేడు గ్రామంలో శనివారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఉదయం 5:30 గంటల నుంచి 7:30 గంటల వరకు కొనసాగిన ఈ ప్రత్యేక తనిఖీల్లో గ్రామంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా సోదాలు చేపట్టారు.సీఐ ఎన్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, పలిమెల ఎస్ఐ టి. సాయి శేఖర్ ఆధ్వర్యంలో సివిల్ పోలీసులతో పాటు టీజీఎస్పీ సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. తెల్లవారుజామునే గ్రామానికి చేరుకున్న పోలీసు బృందాలు ఇంటింటా తనిఖీలు నిర్వహించడంతో పాటు అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించాయి.ఈ సందర్భంగా అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 5 లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా నిల్వ చేసిన వ్యక్తులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహించి,



నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై నిబంధనల మేరకు జరిమానాలు విధించారు.గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు అసాంఘిక శక్తుల కదలికలను నియంత్రించడం ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడవాలని సూచించారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం...

– గ్రంథాలయాలు విజ్ఞాన గనులు..

– విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...

– ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథుల పిలుపు..

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:

జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, స్థానిక సి.ఐ శ్రీనివాస్, డి.సి.సి అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, చాచా నెహ్రూ చిత్రపటాలకు అతిథులు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన గనులని అభివర్ణించారు.



విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని సూచించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ఓరుగంటి రాధ, మేఘన శ్రీనివాస్, హనుమాన్ టెంపుల్ చైర్మన్ నాగపురి సమ్మయ్య, నాయకులు ఎం.డి. అహ్మద్, కుసుమ కృష్ణ మోహన్, సంస్థ కార్యదర్శి ఎం. రాజేంద్ర ప్రసాద్, లైబ్రేరియన్లు కృష్ణ, శారద, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌ఖిపై బీజేపీ నిరసన..

– భూపాలపల్లిలో ధర్నా, రాస్తారోకో..

– విదేశీ శక్తులకు వేదిక కల్పిస్తున్నారని విమర్శలు..

భూపాలపల్లి టౌన్, నవంబర్14, ప్రభాతవార్త:

భారత్ సమ్మిట్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు గీత సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి ఏజెంట్‌గా వ్యవహరిస్తూ హైదరాబాద్ కేంద్రంగా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమైన కార్యక్రమాలకు వేదిక కల్పిస్తున్నారని బీజేపీ నేతలు విమర్శించారు. విదేశీ పెట్టుబడుల పేరుతో దేశ ఆర్థిక, విద్యా, సాంస్కృతిక వ్యవస్థలపై విదేశీ శక్తుల ప్రభావాన్ని పెంచే ప్రయత్నాలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని వారు పేర్కొన్నారు. గతంలో బ్రిటిష్ పాలకులు దేశ సంపదను దోచుకున్న తరహాలోనే, మళ్లీ విదేశీ శక్తులకు అవకాశం కల్పించేలా కుట్రలు



జరుగుతున్నాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం తగదని వారు అన్నారు. దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యలకు స్వస్తి పలకాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని బీజేపీ నేతలు హెచ్చరించారు. దేశ గౌరవం, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎరుకల గణపతి హాజరయ్యారు. ఈ నిరసనలో నాయకులు బట్టు రవి, మారెళ్ళ సేనాపతి, జిల్లా నాయకులు ఊరటి మునీందర్, తాటికంటి రవికుమార్, వట్టెం తిరుపతి, తుమ్మేటి రామ్ రెడ్డి, మేనం తిరుపతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఉడుత నాగరాజు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు పులిగుజ్జ రాజు, కరివేద మనోహర్ రెడ్డి, అసం సురేష్, బుర్ర సాయి, నాంపల్లి కుమార్, పొన్నాల కొమురయ్య, తాండ్ర హరీష్, దేశెట్టి సునీల్, దేశిని రాజు, గట్ల శ్రీనివాస్, రాసకట్ల సందీప్, పొన్న శ్రీనివాస్, దూలం మొండయ్య, పాసిగంటి రాజేందర్ తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాటారం వార్త

కార్మికులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

భూపాలపల్లి టౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త:



భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మిక కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను భూపాలపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్ శుక్రవారం పరామర్శించారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్, భూపాలపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బేతెల్లి మధుకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టారు.గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ నాయకులు కుడుదుల శంకర్ సతీమణి విజయలక్ష్మి, అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు కార్మికులను షేక్ హుస్సేన్ కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కోరారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కార్మికులను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని ఏరియా ఆసుపత్రి అదనపు ముఖ్య వైద్యాధికారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ నాయకులు కుడుదుల శంకర్, సహాయ బ్రాంచ్ నాయకులు కుడుదుల రాయమల్లు, కేటీకే1 గని పిట్ కార్యదర్శి సోతుకు సమ్మయ్య, కేటీకే6 గని సహాయ పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, సివిల్ విభాగం పిట్ కార్యదర్శి చిన్న మల్లయ్య, నాయకులు నవీన్ కుమార్, రాములు, చిరంజీవి, మధిర కొమురయ్య, మెండే నరేష్, కుమారస్వామి, మీడియా సెల్ ఇంచార్జి కంకణాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం భక్తిశ్రద్ధలతో వరి కోత ప్రారంభం

భూపాలపల్లి కల్చరల్, నవంబర్ 15, ప్రభాతవార్త: భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో సమర్పించే కోటి తలంబ్రాల తయారీ కోసం ప్రత్యేకంగా సాగు చేసిన వరి పంట కోత కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో శ్రీరామదాసు భక్తమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.భక్తమండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామదాసు తిరుపతమ్మ-తిరుపతి దంపతులు తమ సొంత వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక పూజలు, నియమనిష్ఠలతో వరి పంటను సాగు చేశారు. పంట చేతికి రావడంతో భక్తమండలి సభ్యులు, మహిళా భక్తుల సహకారంతో కోత పనులను ప్రారంభించారు. రెండు రోజుల పాటు భక్తిగీతాల ఆలాపన మధ్య ఈ కార్యక్రమం కొనసాగనుంది. కోత అనంతరం ధాన్యాన్ని కోటి తలంబ్రాల తయారీ కోసం భక్తులకు పంపిణీ చేయనున్నారు. భక్తులు స్వయంగా చేతులతో వరి ఒలిచి సిద్ధం చేసిన బియ్యాన్ని భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవంలో తలంబ్రాలుగా వినియోగించనున్నారు.గత 11 సంవత్సరాలుగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సహకరిస్తున్న భక్తులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, సీతారామచంద్రుల ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



దాతల సహకారంతో ఆలయానికి వెండి కానుకలు

దాతల సహకారంతో ఆలయానికి వెండి కానుక
దాతలను ప్రోత్సహించిన మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు





పరకాల నవంబర్ 14 (ప్రభాత వార్త)

పరకాల పట్టణంలోని శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి దేవాలయానికి దాతల సహకారంతో 2 కిలోల వెండి ఆభరణాలు లభించాయి. మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు దాతలను ప్రోత్సహించి, వారి ద్వారా ఈ విరాళాన్ని సమకూర్చారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా భవాని కుంకుమేశ్వర స్వామి కి వెండి ఆభరణాల అవసరం ఉందని గుర్తించి, పట్టణంలోని దాతలను కలిసి విరాళం సేకరించారు. రూ. 5 కోట్లతో అభివృద్ధి చెందుతున్న కుంకుమేశ్వరాల యానికి ఈ వెండి కానుక ఎంతో అవసరం. సుమారు రూ. 5 లక్షల విలువైన ఈ ఆభరణాలను ఈ నెల 16న స్వామివారికి భక్తిశ్రద్ధలతో బహుకరించనున్నారు. పరకాల పట్టణానికి చెందిన నిప్పాని హైమావతిసత్యనారాయణ దంపతుల కుమార్తె మేకల సంధ్యారాణిశ్రీధర్ దంపతులు స్వామివారి అలంకరణ నిమిత్తం సుమారు ఒక కిలో వెండి ఆభరణాలను సమర్పించనున్నారు. అదేవిధంగా ఎర్రబెల్లి మంజులభాస్కర్ రెడ్డి దంపతులు తమ సంకల్పాలు స్వామివారి అనుగ్రహంతో నెరవేరిన సందర్భంగా కృతజ్ఞతగా మరో కిలో వెండి ఆభరణాలను సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకొని దాతలను ప్రోత్సహించడం విశేషం. మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వంశానుగత అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ,కోమళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ సమక్షంలో ఈ వెండి ఆభరణాలను స్వామివారికి సమర్పించనున్నారు. ఈ సందర్భంగా దాతలు సమర్పించే రెండు కిలోల వెండి ఆభరణాలను దేవస్థానం ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు సమక్షంలో అధికారికంగా అందజేయనున్నారు. అనంతరం ఆలయ నిబంధనల ప్రకారం దేవస్థానం రికార్డుల్లో నమోదు చేసి స్వామివారి అలంకరణకు వినియోగించనున్నారు. దాతలు, మాజీ చైర్మన్, ప్రస్తుత చైర్మన్ సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుండటం విశేషం. గందె వెంకటేశ్వర్లు ఇప్పటివరకు నాలుగు పర్యాయాలు కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాల అభివృద్ధి, నిత్య పూజా కార్యక్రమాలు, పండుగలు, ప్రత్యేక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. కుంకుమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, స్వామివారి సేవకు పదవులతో సంబంధం లేదని, ఆలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గందె వెంకటేశ్వర్లు తెలిపారు. భక్తులు, దాతలు, పట్టణ ప్రజల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే తన సంకల్పమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శ్రీ కుంకుమేశ్వర స్వామిఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వామివారి సేవలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వెండి ఆభరణాలను సమర్పిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది, అన్నప్రసాదం స్వీకరించాలని కోరారు.

హసన్ పర్తిలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



హసన్ పర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు గొరె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర దేవాలయం సమీపంలో గల నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వరూప రూపశిల్పిగా నేటి భారతదేశంలో ఆనాడే ఊహించే పునాదులు వేసిన గొప్ప నాయకుల్లో చాచా నెహ్రూ 13 అని కొనియాడాడు. విద్య పరంగా, ప్రాజెక్టుల పరంగా ఎంతో ముందు చూపు ఉన్న వ్యక్తి చాచా నెహ్రూ అని గుర్తు చేశాడు. స్వాతంత్ర సమయంలో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని దేశ స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర వహించిన నాయకుడని కొనియాడాడు. ఆనాడు నెహ్రూ వేసిన పునాదుల మీదనే నేటి అభివృద్ధి ఫలాలని తెలిపాడు. విద్యార్థులు, యువత, నెహ్రూ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమానత్వం లౌకికవాదం ప్రజాస్వామ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగాలని కోరాడు. ప్రతి చిన్నారిలోనూ అపారమైన ప్రతిభ సృజనాత్మకత నూతన ఆలోచనలు దాగి ఉంటాయని నెహ్రూ విశ్వసించేవారని తెలిపాడు. విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే నెహ్రూ ఆశయాలకు నిజమైన నివాళి అని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వింజమూరు వెంకటేశ్వర్లు, పుల్ల రవీందర్, బల్సుకురి శ్రీనివాస్, అరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, పెద్దమ్మ నరసింహా రాములు, సాంబయ్య యాదవ్, వేల్పుల సంపత్, శీలం రమేష్, శీలం సాంబయ్య, వల్లాల గంగాధర్, పెద్దమ్మ జితేందర్, బోడా కిషోర్, వాటర్ ప్లాంట్ సంపత్, పరుష సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం



సుబేదారి నవంబర్ 14 ప్రభాత వార్త:

ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికవర్ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ సునీత లకావత్ మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోందని తెలిపారు. మధుమేహాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. అనంతరం డాక్టర్ గిరీష్ లోయా మాట్లాడుతూ, మధుమేహం అనేది ఒక్కరోజులో వచ్చే వ్యాధి కాదని, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర కారణాలు దీని ప్రమాదాన్ని పెంతాయని వివరించారు. మధుమేహం ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతూ, రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని సూచించారు. సరైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి ద్వారా మధుమేహం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని మధుమేహ నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అక్షర రూపం నమస్తే తెలంగాణ

ఆటో షోను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి
ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్



నవంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అక్షర రూపం నమస్తే తెలంగాణ అని ప్రభుత్వం మాజీ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ లోని కుడా, హరిగ్రీవాచారి మైదానంలో నమస్తే తెలంగాణ, టీ న్యూస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఆటో షో కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు తో కలిసి వినయ్ భాస్కర్ ప్రారంభించారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆటో షోను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న ప్రపంచంతో పాటు మనిషి అవసరాలు మారాయని, ప్రస్తుతం ఆటోమొబైల్ ఇండస్ట్రీస్ అవసరాలు మనిషికి పెరిగిపోయాని వివరించారు.

బైక్, కార్ మనిషి కనీస అవసరాలుగా మారాయని అన్నారు. ఆటో షోను కంపెనీలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సాధన ఉద్యమంలో నమస్తే తెలంగాణ పత్రిక ముఖ్య భూమిక పోషించిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అక్షర రూపం ఇచ్చిందని కొనియాడారు. నాలుగు సంవత్సరాలుగా ఆటో షో నిర్వహిస్తున్న నమస్తే తెలంగాణ, టీ న్యూస్, కంపెనీ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నమస్తే తెలంగాణ, టీ న్యూస్ ప్రతినిధులు, వివిధ టూవీలర్, ఫోర్ వీలర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి



నవంబర్ 14, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్:

భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి 137వ జయంతిని పురస్కరించుకుని, శనివారం హనుమకొండ మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ డిసిసి అధ్యక్షులు ఎండి అయ్యూబ్ అధ్యక్షతన హనుమకొండ డిసిసి ఆఫీస్ లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆధునిక భారతదేశ నిర్మాతగా, ప్రజాస్వామ్య పరిరక్షణకు మరియు దేశ ప్రగతికి పండిట్ నెహ్రూ గారు చేసిన అవిరళ కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హనుమకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, టిపిసిసి సభ్యులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జస్టిస్ తిరుమల దేవి



నవంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శనివారం ఉదయం సీనియర్ సిటిజన్స్ కమీషన్ చీఫ్ కమీషనర్ జస్టిస్ తిరుమలాదేవి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన తిరుమలాదేవి కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాలయమును పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఈ.ఎన్.టి వైద్యులు డాక్టర్ మోహన్ కామేశ్వరన్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. వారి వెంట ఈ.ఎన్.టి సర్జన్ డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్ పి. సాంబశివరావు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కమటం వేణుగోపాల్ తదితరులున్నారు.

కోర్టు సాధనకు రౌండ్ టేబుల్ సమావేశం

ఏటూరునాగారం కోర్టు సాధన సమితి అధ్యక్షుడు,న్యాయవాది డాగం ఆదినారాయణ
ఆరు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలనీ డిమాండ్



ఏటూరునాగారం,ప్రభాతవార్త,నవంబర్ 14:

ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ఆరు మండలాల ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు ఏటూరునాగారంలో సివిల్ జాయింట్ కోర్టు ఏర్పాటు చేయాలని ఏటూరునాగారం కోర్టు సాధన సమితి అధ్యక్షుడు, న్యాయవాది డాగం ఆదినారాయణ ప్రభుత్వాన్ని కోరారు. జీఓ నంబర్ 58 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన జిల్లా అదనపు కోర్టును ఏటూరునాగారంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి సుమారు 150 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్నారని తెలిపారు. కోర్టు కేసుల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఆదివాసీలు, చిన్నకారు రైతులు, వ్యాపారులు, కూలీలు రవాణా, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఏటూరునాగారంలో ఇప్పటికే పలు కీలక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నందున ఆరు మండలాల ప్రజలకు ఇది అనువైన కేంద్రంగా ఉంటుందని వివరించారు. కోర్టు ఏర్పాటు సాధనలో భాగంగా ఈ నెల 15న ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు స్థానిక ఆర్అండ్బీ అతిథి గృహంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, న్యాయవాదులు సమావేశానికి హాజరై తమ మద్దతు ప్రకటించాలని కోరారు. ఆరు మండలాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన సివిల్ జాయింట్ కోర్టు ఏటూరునాగారంలో ఏర్పాటు అయ్యే వరకు ఐక్యంగా పోరాడాలని డాగం ఆదినారాయణ పిలుపునిచ్చారు.



మహిళా సంఘాలకు సొంత భవనం.. అభివృద్ధికి మరో ముందడుగు!

మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ.. పనులు ప్రారంభించిన సర్పంచ్ బానోత్ సీతారాం



గోవిందరావుపేట ప్రభాతవార్త:

మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యంగా గ్రామంలో మరో అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టారు. గోవిందరావుపేట మండలం లక్నవరం గ్రామపంచాయతీ పరిధిలోని దుంపెల్లిగూడెం గ్రామంలో శనివారం రెండో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సర్పంచ్ బానోత్ సీతారాం భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ సీతారాం మాట్లాడుతూ.. మహిళా సంఘాలు గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెండో మహిళా సమాఖ్య భవన నిర్మాణం ప్రారంభం కావడంతో మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు ప్రత్యేక భవనం అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు, సంఘ కార్యకలాపాలు సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని ఆనందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సీఏలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసీలతోనే నియామకాలు, పదోన్నతులు

తెలంగాణ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్
ప్రత్యామ్నాయ జీవో, చట్టం అమలు చేయాలి

వెంకటాపురం ప్రభాతవార్త నవంబర్ 14:

షెడ్యూల్డ్ ఏరియాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో నియామకాలు, పదోన్నతులు స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేసేలా తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ ఏటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి డిమాండ్ చేశారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఏహెచ్ఎస్ (జీ) చిరుతపల్లి1 ఆశ్రమ పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన టీఎస్ ఏటీఎఫ్ ములుగు జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ శాఖల్లో ఆదివాసీలకు న్యాయం జరిగేలా ప్రత్యామ్నాయ జీవో జారీ చేయడంతోపాటు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో జీఓ నంబర్ 3కు ప్రత్యామ్నాయ జీవో తీసుకువచ్చే అంశంపై అక్కడి ప్రభుత్వం ఆలోచనలు చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలోని ఆదివాసీ ఉపాధ్యాయులు చైతన్యవంతమై గిరిజనేతర సంఘాలకు దూరంగా ఉంటూ టీఎస్ ఏటీఎఫ్‌లో చేరాలని, ఆదివాసీల హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



నూతన జిల్లా కమిటీ ఎన్నిక..

అనంతరం టీఎస్ ఏటీఎఫ్ ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కొట్టెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా బొగ్గుల లక్ష్మయ్య, కోశాధికారిగా కట్టం రాంమూర్తి, కార్యదర్శిగా సిద్దబోయి స్వామిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పీర్ల కృష్ణబాబు, సపక నాగరాజు, కుర్సం అంజయ్య, చందా రఘుపతి, కోరం సంతోష్ కుమార్, కోరగట్ల రాజేశ్వరరావు, జెజ్జర నాగేశ్వరరావు, ములుగు జిల్లా నాయకులు పాయం నాగేశ్వరరావు, ఎట్టి బాబురావు, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఊకె కృష్ణ, కోశాధికారి పూనెం బాలరాజు, మహబూబాబాద్ జిల్లా సంయుక్త కార్యదర్శి కుంజ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మోర్చా మండల పగ్గాలు కృష్ణమోహన్‌కు

మండల అధ్యక్షుడిగా బిల్లం కృష్ణమోహన్ ఎన్నిక

గోవిందరావుపేట, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ గోవిందరావుపేట మండల గిరిజన మోర్చా నూతన అధ్యక్షుడిగా బిల్లం కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ వివరాలు: ఉపాధ్యక్షులుగా అజిమిరా స్వామి, ప్రధాన కార్యదర్శిగా వంకా నవీన్, సహాయ కార్యదర్శిగా ఎట్టి లక్ష్మణ్, కోశాధికారిగా అజిమిరా కవిత ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా బానోత్ మంజు నాయక్, భూక్య వెంకన్న, సగలం శంభుశివరావు, చంద్రశేఖర్ కుంచె, రశపుత్ గణేష్, మూడు తిరుమల్, భూక్య సందీప్, తాటి తిరుపతి, అజ్మీరా అరవింద్, మాలోత్ వంశీ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బిల్లం కృష్ణమోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గిరిజన మోర్చా మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన సురేందర్‌తో పాటు జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ రాజు, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి దేవేందర్ రావు, కొమరాంపాల్ ధర్మారావు, రుద్రారపు సురేష్, కార్యకర్త బర్ల సంజీవరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల నరేష్, బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేరు సత్యనారాయణ, కర్ర శంభుశివరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం

అమరావతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం



వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం, అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు, అందుకు సూచకంగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవం లు జరుపుకుంటామని లక్ష్మీ దేవి పేట గ్రామంలోని అమరావతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య అన్నారు. శనివారం గ్రామ సమీపంలో గల అమరావతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజయ్య మాట్లాడుతూ... భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం నవంబర్ 14 కాబట్టి ప్రతి సంవత్సరం ఇదే రోజున బాలల దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలిపారు. నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటామని, పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉపాధ్యాయులు నెహ్రూ పటానికి పూలమాలలు వేసి జన్మదిన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మూల రాజయ్య, వీరగాని ఆనందం, అంతటి సుమలత, ఉపాధ్యాయులు జె కిరణ్, పి నవ్య, ఎం మోనిక, పి సోనియా , సిహెచ్ అనూష తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక సాధికారిత సాధించాలి

నాసిరెడ్డి సాంబశివరెడ్డి.



మంగపేట నవంబర్14, ప్రభాతవార్త.

మహిళలు సూక్ష్మ ,లఘు వ్యాపారాలు స్థాపించుకొని ఆర్థిక సాధికారిత సాధించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శనివారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో స్థానిక గ్రామ ప్రజలతో కలిసి "సదాలు కిరాణం అండ్ మర్చంట్" వ్యాపార సముదాయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల పేద మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క నాయకత్వంలో పేద మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు రాబోయే రెండు సంవత్సరాల్లో గ్రామాల్లో మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేందుకు ప్రజా ప్రభుత్వం అనేక రాయితీ పథకాలను మరియు బ్యాంకు రుణాలను మంజూరు చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కటుకూరు శేషయ్య సదాలు కిరాణం మర్చంట్ యజమాని పురిటి నాగసదాలు అవిడి మంగ వేణి స్థానిక గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

బాలల భవితకు భరోసా.. విద్యార్థులకు చేయూత!

పసర ఎస్టీ బాలుర వసతి గృహంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సర్పంచ్ భూక్య సుమలత





గోవిందరావుపేట ప్రభాతవార్త:

బాలలే దేశ భవిష్యత్తు.. వారి విద్యాభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పసర గ్రామ సర్పంచ్ భూక్య సుమలత అన్నారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో పసర ఎస్టీ బాలుర వసతి గృహంలో ఆమె ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సుమలత విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, వసతి, భోజనం, ఆరోగ్యం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా కల్పించారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో పుస్తకాలు, పెన్నులు, డ్రాయింగ్ నోట్‌బుక్స్‌తో కూడిన విద్యా సామగ్రి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సదుపాయాలు అందడంతో పాటు క్రీడలు, వినోదానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత అలవర్చుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. పిల్లల అభిప్రాయాలకు విలువనిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయవచ్చని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలల సంక్షేమం, విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. సతీష్ కుమార్, ఉప సర్పంచ్ సప్పిడి సంజన, 12వ వార్డు సభ్యురాలు జిమ్మ జ్యోతి, హాస్టల్ వార్డెన్ చక్రవర్తి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారుల చిరునవ్వుకి చిరునామా "జ్వాలా ట్రస్ట్"

స్వర్గీయుల జ్ఞాపకార్థం 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రి పంపిణీ

జ్వాలా ట్రస్ట్ సేవలతో చిన్నారుల ముఖాల విరబూసిన చిరునవ్వులు

మంగపేట, ప్రభాతవార్త నవంబర్ 14:

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగపేట మండలం నీలాద్రిపేట సమీపంలోని ప్రాజెక్ట్ నగర్‌లో "జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అండ్ యూత్" ఆధ్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా 30 మంది పేద చిన్నారులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రితో పాటు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బండపల్లి రవి గౌడ్ తల్లిదండ్రులు, అన్నయ్య కుమారుడు ఉదయ్ జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు రూ.5 వేల వ్యయంతో చిన్నారులకు అవసరమైన వస్తువులను అందజేశారు. అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సేవతో మదిలో ఆత్మీయుల జ్ఞాపకాలు పదిలంగా..

ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ఆత్మీయులు మన మధ్య లేకపోయినా వారి జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి స్మారకార్థం పేద చిన్నారులకు విద్యా సామగ్రి అందించడం సంతృప్తినిచ్చిందన్నారు. ప్రతి చిన్నారికి విద్య అందినప్పుడే సమాజం



అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ట్రస్ట్ ఉపాధ్యక్షుడు గంగుల చంటి మాట్లాడుతూ చిన్నారులే దేశ భవిష్యత్తు అని, వారి విద్యకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. గౌరవ సలహాదారు కోలగట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి బండపల్లి రవి గౌడ్, ఉపాధ్యక్షుడు గంగుల చంటి, కార్యదర్శులు గోలి నరేష్, నిమ్మల నరేష్, ప్రచార కార్యదర్శులు గగ్గూరి మహేష్, మొహమ్మద్ ఖాజా, కోశాధికారి ముప్పారపు రాజు, సోషల్ మీడియా ప్రతినిధులు తిప్పని శ్రావణ్, చిప్ప లోహిత్, సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి, చాద మల్లయ్య, లిక్కి రమేష్, గౌరవ సభ్యుడు గోలి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ట్రస్ట్ నరేష్ తెలిపారు.

కోర్టుకు సెలవు.. అర్ధరాత్రి కొలువు..?

స్టే అమల్లో ఉండగానే కొత్త కమిటీ ఏర్పాటులో అంతర్యం ఏమిటి..?

రాత్రి 9 గంటలకు హడావుడిగా ప్రమాణ స్వీకారం ఏంటని ప్రజల ప్రశ్న...?

రైతులకు సమాచారం లేకుండానే పాలకవర్గ మార్పులో మర్మమేంటని చర్చ..

అనేక అనుమానాలకు దారితీస్తున్న అధికారుల తీరు...?

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త నవంబర్ 14:

న్యాయస్థానం ఆదేశాలు ఒకవైపు.. అధికారుల ఉత్తర్వులు మరోవైపు..! ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న పరిణామాలు మండలంలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఎన్నికలు పూర్తయ్యే వరకు పాత పాలకవర్గమే కొనసాగాలన్న న్యాయస్థానం ఆదేశాలు అమల్లో ఉన్నాయన్న వాదనల మధ్యే కొత్త కమిటీని ఏర్పాటు చేసి, రాత్రి 9 గంటల సమయంలో ప్రమాణ స్వీకారం చేయించడం వివాదాస్పదమైంది.

చీకట్లో చకచకా..

పాలకవర్గ మార్పుపై రైతులకు, గ్రామస్థులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కేవలం సంఘం సీఈవో సమక్షంలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగించడం పలు అనుమానాలకు తావిస్తోందనే చర్చ ప్రజలలో ఉంది. సాధారణంగా ప్రజలకు తెలిసేలా నిర్వహించాల్సిన కీలక ప్రక్రియను రాత్రి వేళ ఎందుకు చేపట్టాల్సి వచ్చిందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికారుల చర్యల వెనుక ముందస్తు వ్యూహం ఉందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

సెలవులే కొత్త కమిటీకి అనుకూల సమయమా...?

శుక్రవారం రాత్రి కొత్త కమిటీని కొలువుదీర్చడం వెనుక న్యాయస్థానానికి వచ్చే రెండు రోజులు సెలవులు ఉండటమే కారణమన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాత చైర్మన్ వెంటనే న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేకుండా, సోమవారం నాటికి కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టినట్లు అధికారిక రికార్డుల్లో నమోదయ్యేలా వ్యూహరచన చేశారా..? అన్న చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది.

చట్టం ఏం చెబుతోంది...?

సహకార సంఘాల పాలకవర్గం ఏర్పాటు, పదవీకాలం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి చట్ట నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, వాటిని పక్కనపెట్టి



నియామకాల ద్వారా కొత్తవారికి బాధ్యతలు అప్పగించడంపై రైతు వర్గాలు అభ్యంతరం వ్యక్తం వ్యక్తం చేస్తున్నట్టు స్థానికంగా చర్చ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పలువురు సహకార సంఘాల చైర్మన్లు తమ పదవీకాలం కొనసాగింపుపై న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో లక్ష్మీదేవిపేటలో జరిగిన పరిణామాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

అధికారుల అత్యుత్సాహమా...? రాజకీయ ఒత్తిడా...?

న్యాయస్థానం ఆదేశాల విషయం తెలిసి కూడా అధికారులు కొత్త కమిటీ ఏర్పాటుకు ఎలా ముందుకెళ్లారు..? డీసీఓ ఉత్తర్వులకు ప్రాతిపదిక ఏమిటి..? స్టే ఉత్తర్వుల పరిధిని పరిశీలించారా..? రాజకీయ పెద్దల ఒత్తిళ్లు ఏమైనా పనిచేశాయా..? అన్న ప్రశ్నలు స్థానికంగా అనేక వినిపిస్తున్నాయి. రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, పంట కొనుగోళ్ల సేవలు అందించాల్సిన సహకార సంఘంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

సోమవారం న్యాయపోరాటం...?

కొత్త కమిటీ ఏర్పాటు, ప్రమాణ స్వీకారంపై గత చైర్మన్ న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. సోమవారం న్యాయస్థానాన్ని ఆశ్రయించి అధికారుల చర్యలను సవాలు చేయనున్నట్లు సమాచారం. దీంతో డీసీఓ ఉత్తర్వులు నిలుస్తాయా..? న్యాయస్థానం ఆదేశాల పరిధిలో కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం చెల్లుబాటవుతుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది.

న్యాయస్థానం ఆదేశాలకు విరుద్ధంగా చర్యలు జరిగాయా లేదా అన్నది న్యాయస్థానమే తేల్చాల్సి ఉంది. అయితే రైతులకు సంబంధించిన కీలక సంస్థలో రాత్రికి రాత్రే చోటుచేసుకున్న ఈ మార్పు మాత్రం జిల్లా సహకార రంగంలో తీవ్ర చర్చకు తెరలేపింది. ఈ అంశంపై సంబంధిత శాఖ అధికార యంత్రాంగం ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

ఏటూర్‌నాగారం వార్త

రెడ్డి సంఘానికి కొత్త సారథి

అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డికి అధ్యక్ష పగ్గాలు..!

మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక.. నూతన కమిటీ ఏర్పాటు

గోవిందరావుపేట, ప్రభాతవార్త:



గోవిందరావుపేట మండల రెడ్డి సంఘానికి కొత్త సారథి ఎన్నికయ్యారు. శనివారం చల్వాయి సోమలగడ్డ క్రాస్ పరిధిలో ఉన్న పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల గౌరవ అధ్యక్షులు కొమురెల్లి భూమిరెడ్డి ఎన్నికల పరిశీలకులుగా బుద్దం సుదర్శన్ రెడ్డి మరియు రెడ్డి వాసుదేవ రెడ్డి గార్ల సమక్షంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఏర్పాటు చేయడంతో సంఘంలో నూతనోత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘం పెద్దలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని రెడ్డి సంఘం సభ్యులందరినీ ఐక్యం చేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కుల ఐక్యతను చాటుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసుకొని ముందుకు సాగుతానని తెలిపారు.ముఖ్యంగా ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ డబ్ల్యూ ఎస్ పదవీకాలం ఐదు సంవత్సరాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంఘం సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తానని పేర్కొన్నారు.నూతన మండల కమిటీ వివరాలు:గౌరవ అధ్యక్షులు: పాశం మాధవరెడ్డి,ఉపాధ్యక్షులు: సామ వెంకటరెడ్డి, బేతి దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి: కట్ల జనార్దన్ రెడ్డి,కోశాధికారి: మిర్యాల యాదగిరి రెడ్డిప్రచార కార్యదర్శి: చింతలసత్యనారాయణ రెడ్డి,కార్యదర్శులు: సప్పిడి సతీష్ రెడ్డి, రావుల సంపత్ రెడ్డి, కళ్లం రవీందర్ రెడ్డి, సామ ఉపేందర్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, ఏదూరి మల్లారెడ్డి, వనుకూరి ఆశోక్ రెడ్డి.నూతన అధ్యక్షుడు అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డితో పాటు కమిటీ సభ్యులకు సంఘం పెద్దలు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

తుడుం దెబ్బ ఆధ్వర్యంలో డిసెంబర్ 9 న చలో హైదరాబాద్



ప్రభాత వార్త వాజేడు:

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తలపెట్టిన, చలో హైదరాబాద్ డిసెంబర్ 9 కార్యక్రమం అనుసరించి వాజేడు మండల అధ్యక్షుడు అట్టం శివకుమార్, అధ్యక్షన ఏర్పాటుచేసిన తుడుం దెబ్బ నాయకుల సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రేగ గణేష్ పాల్గొని, మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఏర్పాటు చేసినటువంటి హైదరాబాద్ నడిబొడ్డున భారీ బహిరంగ సభను లక్ష విల్లంబులతో విజయవంతం చెయ్యాలంటే,తుడుం దెబ్బ నాయకులు ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో పటేళ్లను, సర్పంచులను, యువత, మహిళలను కలిసి ఆదివాసులకు జరుగుతున్న విద్య, ఉద్యోగం, భూమి, ఉపాధి, పై జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ గ్రామ కమిటీలు వెయ్యాలని తెలియజేయడం జరిగింది, అరుణ్ అన్న తలపెట్టిన లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే నినాదం లంబాడి వాళ్ల గుండెల్లో భయం పుట్టి మైపత్ అరుణ్ కుమార్ అన్న మీద అక్రమ కేసులు పెడుతు సభను అడ్డుకునే ప్రయత్నాలు చేసిన తుడుం దెబ్బ ఉద్యమం ఆగదని ఆయన హెచ్చరించారు, డిసెంబర్ 9 చలో హైదరాబాద్ బహిరంగ సభకి అన్ని ఆదివాసి సంఘాల నాయకులు, ఉద్యోగులు, మహిళలు, యువత, ఆదివాసులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్య వర్గ సభ్యులు చింత మోహన్,ములుగు జిల్లా కార్య దర్శి గొంది రామ్ లక్స్ మన్, పాయం, కృష్ణ, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి, మోడెం సందీప్,ఏ యస్ యు మండల అధ్యక్షులు గొంది మోరళి,ఉపాధ్యక్షుడు అట్టం సంపత్ ఆది వాసి సీనియర్ నాయకులు బొద బోయిన సురేష్, కారం రామకృష్ణ, మోడెం రామకృష్ణ, శేషు సాగర్, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి ఆతిథ్య సేవలతో

హనుమకొండలో ఘనంగా మినర్వా గ్రాండ్ ప్రారంభం

పలువురు ప్రముఖులు, సమక్షంలో ప్రారంభోత్సవ వేడుక

అత్యాధునిక వసతులు విలాసవంతమైన గదులు

70కి పైగా విలాసవంతమైన గదులతో అతిథులకు ప్రత్యేక వసతి

బ్లూ ఫాక్స్ రెస్టారెంట్, మినర్వా కాఫీ షాప్‌తో విభిన్న రుచుల విందు

నవంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :





నగర ఆతిథ్య రంగంలో మరో ప్రతిష్ఠాత్మక హోటల్ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ ఆతిథ్య సంస్థ మినర్వా గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినర్వా గ్రాండ్ హోటల్ ప్రీలాంచ్ ప్రారంభోత్సవ వేడుక హనుమకొండలోని ఎంకెఆర్ సిటీ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. అత్యాధునిక సౌకర్యాలు, విలాసవంతమైన వసతి, నాణ్యమైన ఆహార సేవలు, ప్రత్యేక వేడుకల నిర్వహణకు అవసరమైన అన్ని వసతులతో రూపుదిద్దుకున్న ఈ హోటల్ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మినర్వా గ్రాండ్ యజమానులు మల్లారెడ్డి ఆలుమల్ల, కుందూరు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు నగరానికి చెందిన ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొని హోటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన హోటల్‌లో ఏర్పాటు చేసిన వసతి, రెస్టారెంట్లు, ఇతర సౌకర్యాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు మల్లారెడ్డి ఆలుమల్ల మాట్లాడుతూ హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో పెరుగుతున్న ఆతిథ్య సేవల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అంతర్జాతీయ ప్రమాణాలతో మినర్వా గ్రాండ్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అతిథులకు నాణ్యమైన ఆహారం, సౌకర్యవంతమైన వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం, మర్యాదపూర్వకమైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా భోజనం చేయాలనుకునే వారి నుంచి వ్యాపార సమావేశాలు, వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునే వారి వరకు అందరికీ అనువైన వేదికగా మినర్వా గ్రాండ్ నిలుస్తుందని చెప్పారు. హనుమకొండ, వరంగల్ ప్రజలకు మినర్వా బ్రాండ్ ఆతిథ్య సేవలను చేరువ చేయడం సంతోషంగా ఉందన్నారు. 70కి పైగా విలాసవంతమైన గదులు మినర్వా గ్రాండ్‌లో 70కి పైగా విలాసవంతమైన గదులను ఏర్పాటు చేశారు. విశాలమైన సూట్ రూమ్స్, ఆకర్షణీయమైన అంతర్గత అలంకరణలు, ఆధునిక సౌకర్యాలు, సౌకర్యవంతమైన వసతి ఏర్పాట్లు అతిథులకు ప్రత్యేక అనుభూతిని అందించనున్నాయి. వ్యాపార, వ్యక్తిగత పర్యటనలపై నగరానికి వచ్చే వారికి నాణ్యమైన వసతి కల్పించడంతో పాటు, విదేశాల్లో నివసించే భారతీయులు (ఎన్ఆర్ఐ) హనుమకొండకు వచ్చినప్పుడు వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నారు.

బ్లూ ఫాక్స్.. మినర్వా కాఫీ షాప్ ప్రత్యేక ఆకర్షణ

హోటల్‌లో ఏర్పాటు చేసిన బ్లూ ఫాక్స్ రెస్టారెంట్, మినర్వా కాఫీ షాప్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. 1982 నుంచి ఆహార ప్రియుల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బ్లూ ఫాక్స్ బ్రాండ్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ విభిన్న రుచులు, ప్రత్యేక వంటకాలు, నాణ్యమైన భోజనాన్ని అందించనుంది. అదేవిధంగా 1987 నుంచి శాఖాహార వంటకాలకు విశేష గుర్తింపు పొందిన మినర్వా కాఫీ షాప్ ఆహ్లాదకరమైన వాతావరణంలో రుచికరమైన ఆహారాన్ని అందించనుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, వ్యాపార భాగస్వాములతో కలిసి భోజనం చేసేందుకు ఈ రెస్టారెంట్లు అనువైన వేదికలుగా ఉండనున్నాయి.

వివాహాలు, వేడుకలకు ప్రత్యేక వేదికలు

హోటల్‌లో వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజు వేడుకలు, కుటుంబ సమ్మేళనాలు, కార్పొరేట్ సమావేశాలు, ఇతర ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు అనువైన విశాలమైన వేదికలను ఏర్పాటు చేశారు. ఆధునిక సదుపాయాలు, ప్రత్యేక అలంకరణలు, ఆహార సేవలు, అతిథుల అవసరాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించుకునే అవకాశం కల్పించనున్నారు. చిన్న, పెద్ద వేడుకలను ఒకే ప్రాంగణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయి.

ఆతిథ్య రంగంలో మరో ముందడుగు

విలాసవంతమైన వసతి, విభిన్న రకాల ఆహార రుచులు, ప్రత్యేక వేడుకల నిర్వహణ, వ్యాపార సమావేశాలకు అవసరమైన సౌకర్యాలను ఒకే చోట అందించాలనే లక్ష్యంతో మినర్వా గ్రాండ్ రూపుదిద్దుకుంది. ఇప్పటికే మినర్వా, బ్లూ ఫాక్స్ బ్రాండ్లు సంపాదించుకున్న గుర్తింపును హనుమకొండకు విస్తరిస్తూ ఈ నూతన హోటల్‌ను ప్రారంభించడం స్థానిక ఆతిథ్య రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ హోటల్ అందుబాటులోకి రావడంతో హనుమకొండ, వరంగల్ ప్రాంత ప్రజలతో పాటు వివిధ అవసరాల కోసం నగరానికి వచ్చే సందర్శకులకు మరిన్ని నాణ్యమైన ఆతిథ్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

వేలేరు పంచాయతీ కార్యాలయంలో ఘనంగా బాలల గ్రామసభ

వేలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బిల్లా యాదగిరి అధ్యక్షతన బాలల గ్రామసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ధర్మసాగర్ సిఐ శ్రీనివాస్, మండల ఎస్సై దూదిమెట్ల నరేష్ పాల్గొన్నారు. ప్రశాంత్ రెడ్డి విద్యార్థుల ఉద్దేశించి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బాలల గ్రామసభను ఏర్పాటుచేసి పిల్లలతోని మాట్లాడించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పాఠశాలలో కావలసినటువంటి అభివృద్ధి పనుల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికై గ్రామపంచాయతీ నిధులను కేటాయించడం జరుగుతుందని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలందరికీ మెరుగైన విద్యా వసతులు, క్రీడలకు సౌకర్యం ,అందివ్వడం నా యొక్క బాధ్యత, ఏ ఒక్క చిన్నారి కూడా పేదరికంలో చదువుకు దూరం కాకూడదని లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూయించడం జరుగుతుంది, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయించి పాఠశాలలను అభివృద్ధి చేయించడం జరుగుతుందని అన్నారు. చిన్నారులందరికీ హృదయపూర్వక బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఉప సర్పంచ్ శ్రీకర్, జిపి కార్యదర్శి విజయ, జెడ్పి హెచ్ఎం సత్యం,లీలా బాయ్,సీసీ రమాదేవి, వార్డు సభ్యులు సంధ్య,మోనిక, పర్వీన్ ,సురేష్ ,సునీల్ అంగన్వాడీ టీచర్స్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన మేధా హై స్కూల్ విద్యార్థులు

కాజీపేట్ మండలం(ప్రభాతవార్త) నవంబర్ 14



కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో, మేధా హైస్కూల్, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.సీనియర్ కరాటే మాస్టర్ ఐ.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మేధా హై స్కూల్ లో నాలుగేళ్లుగా శిక్షణ పొందుతున్న 7మంది విద్యార్థులుఎం. యుగేశ్ని,ఎం. లీనా,పరంధామిన్,జి. సాకేత్,ఎండి. సఫ్వాన్,ఎన్.సాయి సృజన్,బి.ప్రేమ్ చరణ్,బ్లాక్ బెల్ట్ సాధించారు. వివిధపోటీలలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయస్థాయి పోటీలలోపోటీపడుతూ మేధా హై స్కూల్ విద్యార్థినుల్లో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకశిక్షకులను నియమించారు. బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థులు కఠినమైన ఫిట్‌నెస్ కటా పరీక్షలను పూర్తి చేసి బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు మేధా హై స్కూల్ చైర్మన్ డాక్టర్.వి.మధుకర్ రెడ్డి, దివ్యశృతి రెడ్డి చేతులమీదగా అందుకున్నారు. విద్యార్థులను చైర్మన్, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు,అభినందించారు.



దేశానికి నెహ్రూ చేసిన సేవలు మరువలేనివి

పట్టణ అధ్యక్షుడు ఒంటెరు శ్రావణ్ కుమార్



పరకాల నవంబర్ 14 (ప్రభాత వార్త)

మాజీప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి ఎన్నో సేవలందించారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఒంటెరు శ్రావణ్ అన్నారు.సుధీర్ఘకాలంగా దేశాని కి ప్రధానమంత్రిగా పనిచేసిన ఆయన దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్ళారన్నారు.శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రానంతరం సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసే పంచవర్ష ప్రణాళికలను తీసుకువచ్చి దేశ అభివృద్ధి లో కీలకపాత్ర నెహ్రూ వహించారని తెలిపారు. శాంతియుత పాలన అందించడంలో నెహ్రూ ముందున్నారని, నేటి యువతకు ఆయన ఆదర్శం అన్నారు. అనంతరం సమన్వయ కమిటీ సభ్యుడు మార్క రఘుపతి గౌడ్ మాట్లాడుతూ... దేశ పురోగతికి నెహ్రూ దూరదృష్టితో రూపొందించిన ప్రణాళికలు, ఆయన పాటించిన ప్రజాస్వామ్య విలువలు చిరస్మరణీయమని కొనియాడారు.భారతదేశంలో శాంతి భద్రతలు, విజ్ఞానసాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన వేసిన బలమైన పునాదులే నేడు దేశాన్ని ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టాయని గుర్తుచేశారు.భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచిన పండిట్ నెహ్రూ ఆశయాలు, ఆదర్శాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆ మహనీయుడి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,సమన్వయ కమిటీ సభ్యులు,వార్డు అధ్యక్షులు, బిఎల్ఏలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించిన తర్వాతే నియామకాలు చేపట్టాలి



ఎడ్యుకేషన్ కేయూ నవంబర్ 14 ప్రభాతవార్త:

విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం, అధ్యాపకుల సమస్యలను పరిష్కరించిన తర్వాతనే రెగ్యులర్ ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టాలని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్.వై.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కేయూ పీజీ కళాశాలలో ప్రధాన కార్యదర్శి నరేంద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన పార్టీ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల ఉద్యోగ భద్రతకి హామీ ఇవ్వకుండా, వారి వేతన సమస్యలను పరిష్కరించకుండా రెగ్యులర్ నియామకాలు ఎలా చేపడుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఉన్నత విద్యామండలికి, ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే పార్ట్ టైం అధ్యాపకులకి నెలకి 50వేల రూపాయల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కూడా అమలు చేయకుండా పార్ట్ టైం అధ్యాపకులని మోసం చేశారని విమర్శించారు. దశాబ్దానికి పైగా విశ్వవిద్యాలయాలలో అతి తక్కువ వేతనాలకి పనిచేస్తూ బోధనా భారాన్ని మోస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించిన తరువాతే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేసినారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా ఉద్యమాన్ని చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవోజీ నాయక్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ వెన్నంపల్లి విజయ్ కుమార్ డాక్టర్ శేషు డాక్టర్ సరిత డాక్టర్ కిరణ్ డాక్టర్ శంకర్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ విజయ డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ భిక్షపతి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లహరి పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 13:

మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు వేషధారణల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి. రవి చందర్ గారు మాట్లాడుతూ నెహ్రూ 1889 సంవత్సరం నవంబర్ 14వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో జన్మించారు .ఆయన తండ్రి మోతిలాల్ నెహ్రూ తల్లి స్వరూప రాణి జవహర్లాల్ నెహ్రూ భారతదేశ మొదటి ప్రధానమంత్రి మరియు స్వతంత్ర సమరయోధుడు నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టమని అందుకే ఆరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటామని చెప్పారు.అదేవిధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను వివిధ దుస్తులతో వేషధారణ పోటీల్లో పాల్గొనే లా ఉత్తేజ పరచారని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఈ నిత్యశ్రీ, వేదశ్రీ గోపికలుగా తేజశ్రీ రిషిక రాణి రుద్రమదేవిగా, వి. రాజేశ్వరి,రి. రాజేశ్వరి భరతమాతగా, ఆఫీస్ పాషా భగత్ సింగ్ గా, రాజేందర్, వికిందర్ ఆదిమానవులుగా, వెంకటేష్ గొర్ల కాపరిగా, శివ యూరిత్విక్ సార్లుగా రింషా సోది అమ్మగా, ముస్కాన్ డాక్టర్ గా, రశ్మిత, సహన్యా టీచర్లుగా, అమిత్ పా అయ్యో పాష అంబేద్కర్ గా, శ్రీకర్



పోలీసుగా డి .రిత్విక్ రైతుగా రియాన్సిక డాక్టర్ గా, మను శ్రీ భరతమాతగా, మను శ్రీ ట్రెడిషనల్ గర్ల్ గా ,సహేరా దూలంగా హదియా మేఘన టీచర్లుగా, యష్ణవర్ధన గుజరాతి అమ్మాయిగా జోహన్ జవహర్లాల్ నెహ్రూ గా సాన్విష్ డాక్టర్ గా అబూతలహా ఆర్మీగా కే రియాన్స్ యాదవ్, హిమవేదాన్షి పోలీసులుగా, వియాన్స్ యాదవ్ ఆర్మీగా, ఎ.ఆద్య ట్రెడిషనల్ గార్లుగా వేషధారణలతో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవిచందర్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ఉపాధ్యాయులు జ్యోతి, శ్వేత, స్వర్ణలత, స్రవంతి రవళి తదితరులు పాల్గొన్నారు.

జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరిలో ఘనంగా బాలల దినోత్సవం

ప్రభాతవార్త పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన0 పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో బాల బాలికలకు శత్రువులైన సెల్ఫోన్లు, గుట్కా ,గంజాయి వంటి మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని బాలలందరూ రేపటి ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యార్థులు ఉపన్యాసాలు, పాటలు, నృత్య ప్రదర్శనలతో అలరించారు. విజేతలకు బహుమతులతో పాటు విద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. శ్రీధర్, డి ప్రతిభ, శ్రీ శాంతి కిరణ్, వి పరుశురాములు ,ఆర్ అశోక్ కుమార్ ఏ



తిరుమల, డి రాధాకృష్ణకుమారి ,ఎల్ రజిత ,స్టాప్ సెక్రటరీ ఎస్ వెంకన్న, ఐ రమేష్ బాబు, ఏం సరిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్ బైలాను అమలు చేయాలి

- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ సిటీ నవంబర్ 14 ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటలను మార్కెట్లో దోచుకోకుండా మార్కెట్ బైలాను యధాతధంగా అమలు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు కి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండో మార్కెట్ అయిన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం తో ఉన్న ఉద్యోగులకు పని భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రైతులకు గన్ని బ్యాగుల సమస్యలు మార్కెట్లో 4 వే బ్రిడ్జిలు పనిచేయకపోవడంతో రైతులకు తీరని నష్టం వాటిల్లుతుందని వెల్లడించారు.గ్రామాల్లో దళారులు పై ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్



పండ్ల మార్కెట్ ను అసంపూర్తిగా వదిలేయడం పై మండిపడ్డారు. మార్కెట్లో చెత్తాచెదారం పారిశుద్ధం పెరిగిపోతున్న తొలగించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మరోవైపు మార్కెట్లో వ్యాపారుల రాజ్యమే నడుస్తుంది అన్నారు. ఇప్పటికైనా మార్కెట్ బైలాకు, ఒప్పందాలకు అనుగుణంగా రైతులకు న్యాయం జరిగే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్, సింగారపు దాసు, బాబు, రామస్వామి పాల్గొన్నారు.

పల్లవి మోడల్ స్కూల్లో 45వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్‌కు శ్రీకారం

ప్రభాతవార్త వర్ధన్నపేట: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం అన్నారంలోని పల్లవి మోడల్ స్కూల్ వేదికగా 45వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్ శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. నవంబర్ 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే ఈ పోటీలను తెలంగాణ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యతనిస్తూ అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా తొలుత బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థిని డి.ఎస్.



సింధును ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న 19 మంది విద్యార్థులను కూడా అభినందించి సత్కరించారు.పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక్ చారి క్రీడల ప్రాముఖ్యతను వివరించగా, ప్రిన్సిపాల్ మేకల అశ్విని పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించారు. కళ్లెడ పీఏసీఎస్ చైర్మన్ అనిల్‌రావు, అన్నారం సర్పంచ్ గాడిపల్లి మహేందర్ తదితరులు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, క్రీడా రంగాల అభివృద్ధికి పాఠశాలలు చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి కళ్లెడ పీఏసీఎస్ చైర్మన్ అనిల్‌రావు, చౌటపల్లి పీఏసీఎస్ చైర్మన్ కుమారస్వామి, పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.





రెండో రోజు భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 14:



న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక భారత్ సమ్మిట్ థింక్ ఎన్యూ వరల్డ్ రెండో రోజు కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, జూనిగిరి వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన వివిధ సమావేశాలు, ప్యానెల్ చర్చల్లో పాల్గొని ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, సామాజిక అభివృద్ధి, మహిళా సాధికారత, అంతర్జాతీయ సహకారం, భవిష్యత్తు ప్రపంచ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై జరిగిన చర్చల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

బహుమతులను ప్రధానం చేస్తున్న కరస్పాండెంట్ పంచకం నర్సయ్య

- అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

ఖిలావరంగల్, నవంబర్ 14 ప్రభాతవార్త :



బాలల దినోత్సవం (భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం) సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులు బాలల దినోత్సవ వేడుకలతో పాటు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 20 మంది విద్యార్థులు ప్రిన్సిపాల్ గా, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిఈటి లుగా అందమైన వేషధారణలతో వచ్చి ఉత్సాహంగా వారి వారి విధులను చక్కగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులందరూ బెలూన్లను ఎగురవేసి బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ ఈ స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా మీరు ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం, ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహించడం, పాఠశాల కార్యక్రమాలను నడిపించడం వంటి బాధ్యతలను నిర్వహించారు. ఇది కేవలం ఒకరోజు సరదా కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మీలో నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించే గొప్ప అవకాశమని తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు తరగతి గదిలో పాఠం చెప్పడం వెనుక ఎంతో శ్రమ, ఓర్పు, బాధ్యత ఉంటాయి. కాబట్టి ఉపాధ్యాయుల కష్టాన్ని, వారి విలువను మీరు అర్థం చేసుకుని క్రమశిక్షణతో వ్యవహరించి మంచి వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా ఎదగాలని అన్నారు. మీలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. మీ అందరి జీవితాలు జ్ఞానం, ఆనందం, విజయాలతో నిండాలని ఆశిస్తూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొంచివున్న విద్యుత్ ప్రమాదం...!

- స్పందించాలని స్థానికుల డిమాండ్

తరిగొప్పుల, నవంబరు 14 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలకేంద్రంలోని బస్టాండ్ ఏరియా జనగామమెయిన్ రోడ్డులో విద్యుత్ తీగలలో వేపచెట్టు కొమ్మలు అల్లుకుని ప్రమాదకరంగా మారింది. గత కొంతకాలంగా చెట్టు కొమ్మలు పెరిగి విద్యుత్ తీగలను అల్లుకోవడంతో గాలి వీచినప్పుడల్లా తీగలు ఒకదానికొకటి తగిలి నిప్పురవ్వలు వచ్చే ప్రమాదంపొంచి ఉంది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, పక్కనే వ్యాపారం చేసుకునే చిరువ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా వర్షంపడితే పరిస్థితి మరింత దారుణంగామారి, పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదం జరగకముందే సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే స్పందించి, చెట్టు కొమ్మలను తొలగించి, విద్యుత్ తీగలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

గంగాపురంలో రెవెన్యూ రీసర్వేకు శ్రీకారం

- తహసిల్దార్ ఆధ్వర్యంలో సర్వే పనులు

- గ్రామంలో భూముల హద్దులు, విస్తీర్ణాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన

బచ్చన్నపేట, నవంబరు 14 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం గంగాపురం గ్రామంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో భూముల రీసర్వేప్రక్రియ కొనసాగుతోంది. గ్రామంలోని భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూముల హద్దులు, విస్తీర్ణాలను గుర్తించే లక్ష్యంతో అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ శంకర్ నేతృత్వంలో జీపీవో కమలాకర్, సర్వేయర్ల బృందం ఈ ప్రక్రియలో పాల్గొంటోంది. గ్రామంలోని వివిధ సర్వేనంబర్ల పరిధిలో భూములను పరిశీలిస్తూ రీసర్వేపనులను చేపడుతున్నారు. భూ రికార్డుల పరిశీలనతో పాటు క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను నమోదు చేసేదిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. రెవెన్యూ రీసర్వేద్వారా భూ వివరాల్లో స్పష్టత ఏర్పడి, భవిష్యత్తులో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని భావిస్తున్నారు.

శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వారకళ్యాణం

చిల్పూర్, నవంబరు 14 ప్రభాతవార్త : చిల్పూర్ మండలకేంద్రంలో



అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అత్యంత వైభవంగా అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులతో పాటు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణం కనులార వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం తాటికాయల గ్రామ వాస్తవ్యులు, వరంగల్ వాస్తవ్యులు వీరారెడ్డి రామకృష్ణారెడ్డి-మమత దంపతులు, దాసరి కృష్ణ- శిరీష దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌కు రాహుల్ రావద్దంటూ బీజేపీ నల్లబ్యాడ్జీలతో నిరసన

జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని నోవాటెల్ హైటెక్ సిటీ వేదికగా జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రావడాన్ని వ్యతిరేకిస్తూ జనగామ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు.జనగామ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసీ చౌరస్తాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు పట్టుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 70దేశాల నుంచి వేయిమందికి పైగా ప్రతినిధులు, మేధావులువచ్చి దేశఅభివృద్ధికి తోడ్పడేలా జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని రాహుల్‌గాంధీ తనస్వార్థ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. భారత్ సమ్మిట్ ను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విద్యాసాగర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోకల ఉమారాణి, అంకుగారి శశిధర్‌రెడ్డి, దేవర ఎల్లయ్య, జిల్లా ఎన్నికల అధికారప్రతినిధి పెద్దోజు జగదీష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు హరీష్, వివిధ మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ల్యాండ్ రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

తరిగొప్పుల, నవంబరు 14 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలంలోని



నర్సాపురం గ్రామంలో జరుగుతున్న ల్యాండ్ రీసర్వేపనులను అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రీసర్వే క్షేత్రస్థాయి పనులను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులభూముల సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, పారదర్శకంగా, కచ్చితత్వంతో పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీచేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్శనలో ఏడీ మన్యంకొండ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్), తరిగొప్పుల ఇన్‌చార్జి తహసీల్దార్ వేణు, డీఐ సర్వేబృందాలు పాల్గొన్నారు.

కమిటీహాల్ నిర్మాణానికి దాతలు సహకరించాలి

దేవరుప్పుల, నవంబరు 14 ప్రభాతవార్త :

కామారెడ్డిగూడెం శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంవద్ద కమిటీహాల్ నిర్మాణం చేపడితే స్వాములకు వసతి, పూజాసామగ్రి భద్రత సమస్యలు పరిష్కారమవుతాయని గ్రామసర్పంచ్ చింతరవి అన్నారు. దాతలు, గ్రామప్రముఖులు తమవంతు సహకారం అందించి నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు. దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంవద్ద ఆలయకమిటీ అధ్యక్షుడు మారేపల్లిమురళి ఆధ్వర్యంలో కమిటీహాల్ నిర్మాణానికి శనివారం సర్పంచ్ చింతరవి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పులిపంపుల భాస్కర్, వార్డుసభ్యులు ఎల్లబోయిన గిరియాదవ్, లింగాలహరీష్, చింత అశోక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.





ఘనంగా బాలల దినోత్సవం

కొడకండ్ల, నవంబరు 14 ప్రభాతవార్త :



సమాజంలో పెరుగుతున్న బాల్యవివాహాలను అరికడుతూ బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలమేరకు నెహ్రూజయంతిని పురస్కరించుకొని బాలలదినోత్సవంను కస్తూర్బాబాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన బాల గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణం పనులను స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో జిల్లాకలెక్టర్ దృష్టికెళ్ళి కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరగా పూర్తిచేయిస్తామన్నారు. విద్యార్థులు పలుసమస్యలను బాలగ్రామ సభదృష్టికి తీసుకురాగా వాటిపరిష్కారం కోసం ఉన్నతాధికారులకు తీర్మానం పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు ఉపసర్పంచ్ ఎండీ.షన్నా పాఠశాల వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ వైస్ చైర్మన్‌గా శ్రీవర్ణ

కొడకండ్ల, నవంబరు 14 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగ వైస్‌చైర్మన్‌గా మండలకేంద్రానికి చెందిన అందే శ్రీవర్ణ నియమితులయ్యారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి, డీసీసీ జనగామ జిల్లాఅధ్యక్షులు లకావత్ ధన్వంతిల ఆదేశాలమేరకు డీసీసీ ఎస్సీసెల్ చైర్మన్ వేముల మల్లేష్ మహారాజ్ చేతులమీదుగా జిల్లా వైస్ చైర్మన్‌గా ఆమె నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తనసేవలను గుర్తించి తన నియామకానికి సహకరించిన డీసీ అధికార ప్రతినిధి డాక్టర్ నరేందర్ పవార్, మార్గం రవీందర్, దేశగానికుమార్, నర్మెట ఉపేందర్, ఎరుకల సైదులు, గుంటుక శ్రీకాంత్, పృథ్వి, బత్తుల వెంకన్న, సోమారపు ఐలమ్మ, కందుకూరి శిరీష, పల్లె అనిల్, గాఫుర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీఅభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని, ఎస్సీ డిపార్ట్‌మెంట్‌ను మరింత బలోపేతం చేస్తూ పార్టీ ఆశయాలసాధనకు కృషిచేస్తానని తెలిపారు.

ముందస్తు అరెస్టులు హేయమైన చర్య

నర్మెట, నవంబరు 14 ప్రభాతవార్త :



బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమైన హేయమైన చర్యఅని జిల్లా నాయకుడు చొక్కం అనిల్‌కుమార్ అన్నారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న భారత సమ్మేళన రాహుల్‌గాంధీ హాజరవుతున్న నేపథ్యంలో బిజెపి నాయకులను శనివారం ముందస్తు అరెస్టుచేయడం ప్రజాస్వామ్యాన్ని కాలరాయడమేనన్నారు. ప్రశ్నించడం నిరసన తెలుపడం రాజ్యాంగ కల్పించిన హక్కుఅని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రానున్నకాలంలో కార్యజెండా ఎగరడం ఖాయమని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మండల ఉపాధ్యక్షుడు రాజబోయిన జహంగీర్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి గండం రాలిరెడ్డి ఉన్నారు.

స్వయంకృషి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నర్సంపేట,నవంబర్ 14, ప్రభాతవార్త:



స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక విజ్‌డమ్ ఫ్రీ స్కూల్‌లో శనివారం జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, చిన్నారులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వివిధ వేషధారణలతో ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావిద్, అకడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ఇన్‌చార్జి హారిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పట్ల స్పందించిన ఎమ్మెల్సీ పోచంపల్లి

- పాపయ్యపేట వాగు వద్ద మోరీల నిర్మాణ పనులు

చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:



వాగు దాటేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులకు స్పందించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ముందుకు రావడం పట్ల పాపయ్యపేట సుద్దరేవుల వట్టెవాగు ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాపయ్యపేట రైతుల పంట భూములు అవతలి వైపు ఉంటాయి. రైతులు అక్కడికి వెళ్లి వచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో రైతులు గ్రామస్తులు మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల ఇంచార్జి జక్క అశోక్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి విన్నవించుకున్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ తాత్కాలిక మరమ్మత్తులు మోరీల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. ఎమ్మెల్సీ నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆదేశించారు. దీంతో సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం మోరీలు ఏర్పాటు చేయించే పనులు చేపట్టారు. స్పందించిన ఎమ్మెల్సీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య, బిఆర్ఎస్ మండల కోశాధికారి గుర్రం రవి, సోషల్‌మీడియా ఇంచార్జి మురళీనాయక్, బండి రమేష్, సుధాకర్, బర్ల యాకయ్య, కొమురయ్య, కుమారస్వామి, శ్రీను, తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నెక్కొండ,నవంబర్14, ప్రభాతవార్త:



మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన కాసం భద్రమ్మ దశదిన కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ పెండ్యాల రాజు

దుగ్గొండి, నవంబర్ 14, ప్రభాతవార్త:



మండలంలోని నాచినపల్లి గ్రామంలో అకాల మరణం చెందిన భూషబోయిన అయ్యలయ్య కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరబోయిన కట్టయ్య, మండల పార్టీ కార్యదర్శి నర రమణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగ రంగా రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త: మండలంలోని రంగాపురం



గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ములుక రాజేష్ సోదరుడైన ములుక రామ్మూర్తి భార్య ములుక రాణి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జెట్టి వేణు, మాజీ సర్పంచులు గోనె రాంబాబు, చీకటి ప్రకాష్, తోటకూరి దేవేందర్, మాజీ ఎంపీటీసీలు పాలేపు రవీందర్ రావు, గూగులోతు సారయ్య, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు.

శ్రమ దోపిడీ ఉన్నంతకాలం విప్లవోద్యమాలు కొనసాగుతాయి

నల్లబెల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:



శ్రమ దోపిడీ, ప్రజా సమస్యలు ఉన్నంతకాలం విప్లవోద్యమాలు కొనసాగుతాయని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ అన్నారు. అమరవీరుల సంస్మరణ సభల్లో భాగంగా నవంబర్ 13న మేడపల్లిలో నిర్వహించిన బహిరంగ సభకు ప్రజలు, కార్మికులు, విప్లవాభిమానులు భారీగా తరలివచ్చారు. సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను విమర్శించారు. ప్రజా ఉద్యమాల్లో అమరులైన విప్లవ యోధులకు నివాళులర్పించారు. అలాగే డిసెంబర్ 18న వరంగల్‌లో కామ్రేడ్ పోట్ల రామనరసయ్య 50వ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నర్సంపేట వార్త

స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: ఈ నెల 22న



హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నర్సంపేట పట్టణంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. నియోజకవర్గ కన్వీనర్ కల్లేపల్లి సురేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ విద్య, ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ఐక్యత స్వేరో ఉద్యమ ప్రధాన ఆశయాలని తెలిపారు. సమ్మేళనానికి విద్యార్థులు, యువత, స్వేరో అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, స్వేరో ప్రతినిధులు, వివిధ వార్డుల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు


నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: దేశ తొలి ప్రధానమంత్రి



పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, విజ్ఞాన, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి నెహ్రూ వేసిన పునాదులు దేశ ప్రగతికి దోహదపడ్డాయని అన్నారు. బాలల హక్కులను పరిరక్షిస్తూ, వారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:



రాజపల్లె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నర్సంపేట అధ్యక్షుడు బొద్దిరెడ్డి నరసింహారెడ్డి, కార్యదర్శి సిద్ధ సుధాకర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి దేశం గర్వించే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. రోటరీ చార్టర్డ్ ప్రెసిడెంట్ గోపి జయపాల్ రెడ్డి, సీనియర్ సభ్యుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రోటరీ జోనల్ చైర్మన్ ఇరుకు కోటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు గుడిపూడి పవన్ కుమార్, హర్షణపల్లి మాధవరావు, వంగ రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ లతో ఆర్థిక భరోసా..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...
- త్వరలో మహిళలకు రూ.2500 పథకాన్ని ప్రారంభిస్తాం...
- పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు...
- దేవాదుల నీటిని మళ్లించి నూరేళ్ల వరకు నీటి కొరత రానివ్వ బోను
- విద్యా, వైద్యం ప్రభుత్వానికి రెండు కండ్లు...
- పేదవాడి కష్టమే వృత్తి...
- నియోజకవర్గ సమస్యలే వ్యాపారం

చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త:

చేయూత పెన్షన్ లతో నిరుపేదలైన వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలంలోని జూకల్ గ్రామంలో ఉన్న బిఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. మండలానికి 533 మంది అర్హులైన లబ్ధిదారులకు వివిధ రకాల పెన్షన్ లు మంజూరయ్యాయి. సమావేశానికి పెద్ద ఎత్తున లబ్ధిదారులు హాజరయ్యారు. మండల ఇంచార్జ్ డి సి ఓ వాల్యూ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. పార్టీలకు అతీతంగా నిస్వార్థంతో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. మహిళల కోసం ఆర్టీసీ బస్సులు అద్దెకివ్వడం, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉచిత బస్ ప్రయాణం , సబ్సిడీపై గ్యాస్ సరఫరా, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం, అంగన్ వాడి కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈలాంటి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి వారిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మహాలక్ష్మి పథకంలో మిగిలిపోయిన మహిళలకు రూ 2500 చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.రైతులకు సబ్సిడీపై ఎరువులు, రుణమాఫీ, భరోసా పథకాలతో పాటు ధాన్యానికి క్వింటాల్ కు రూ 500 బోనస్ అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని గుర్తు చేశారు. గత మూడేళ్లుగా పోటీపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కష్టపడుతున్నట్లు చెప్పారు. దేవాదులకు సంబంధించిన నీరు పాలకుర్తి, జనగాం ఆలేరు వరకు వెళ్తున్నాయని, గత పాలకుల నిరక్ష్యం వల్ల ఇక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై దేవాదుల నీటిని భీమ్ ఘన్ పూర్ ద్వారా ఎస్ ఆర్ ఎస్ పి డిబిఎం 38 కెనాలలోకి మళ్లించి, నూరేళ్ల వరకు సాగునీటిని అందించబోతున్నట్లు చెప్పారు. ఇందుకోసం రూ 46 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దీనితో నియోజకవర్గం లోని 44 వేల ఎకరాల సాగు భూమికి నీరు అందుతుందని వివరించారు. నియోజకవర్గంలో ఉన్న దేవాలయాలను, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా మార్చనున్నట్లు స్పష్టం చేశారు. విద్యా వైద్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కండ్ల వంటివని అన్నారు. గాంధీనగర్ లో రూ



2 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మిస్తున్నట్లు, భవిష్యత్తులోని విద్యార్థులకు ఇక్కడ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ రూ 11.50 కోట్ల నిధులు మంజూరి అయినట్లు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. విద్యార్థులు కాళీ కడుపులతో ఉండకుండా ఉండేందుకు ప్రభుత్వం బ్రేక్ ఫాస్ట్ విధానాన్ని అమలుపరుస్తుందని, ఇందులో నాణ్యమైన ఆల్పాహారాన్ని విద్యార్థులకు అందించనున్నట్లు చెప్పారు. భూపాలపల్లి పట్టణంలో ఉన్న వంద పడకల ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి కావలసిన వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆస్పత్రిలో 1470 మంది టెక్నీషియాలను ,203 మంది వైద్యులను నియమించినట్లు తెలిపారు.3.50 కోట్ల నిధులతో సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్లను ఏర్పాటుచేసి, నిరుపేదలందరికీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు. త్వరలో 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా మరమ్మతుకు నోసుకొని జూకల్ చలివాగు వద్ద ఉన్న చెక్ డ్యామ్ నిర్మాణం కోసం రూ 5 కోట్లు నిధులను మంజూరు చేయించడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభించి గ్రామ శివారులో ఉన్న 400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా 64 చెరువులు, కుంతలు తెగిపోయి చల్పూర్ గ్రామం నీట మునిగిందని, సమయం ఉన్నప్పటికీ అప్పటి పాలకులు పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు నెలల్లోనే తెగిన చెరువులు, కుంటలు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని అన్నారు. అర్హులైన నిరుపేదలకు 4 .50 లక్షల ఇందిరమ్మ మంజూరు చేయించి, ప్రారంభించడం జరిగిందని, మరో 4.50 లక్షల గృహాలను మంజూరి చేయబోతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నూతనంగా 60 లక్షల మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గృహాలను పేదవాడి కష్టమే వృత్తి, నియోజకవర్గ సమస్యలే వ్యాపారం గా భావించి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపరుస్తుందని చెప్పారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, తనను ప్రజలు ఆశీర్వదించి, దీవించి మద్దతు పలకాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఆర్డీవో హరికృష్ణ, డిఆర్డిఓ బాలకృష్ణ, తహసిల్దార్ వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ, మాజీ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, వివిధ గ్రామాల సర్పంచులు , లబ్ధిదారులు, మండల పార్టీ అధ్యక్షుడు దెబ్బేట అనిల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ నవంబర్ 14 ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 677 మందికి నూతన పింఛన్లు, 41 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, 72 మందికి రూ. 27,50,450 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వితంతువులు, దివ్యాంగులు ఆర్థిక ఇబ్బందులతో జీవించకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆడపిల్లల వివాహం పేద కుటుంబాలకు భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, అనారోగ్యంతో బాధపడే పేదలకు సీఎం సహాయ నిధి భరోసాగా నిలుస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ, డి.ఆర్.డి.ఏ పిడి బాలకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కోటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పున్నం రవి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, మోడం ఉమేష్ గౌడ్, పట్టేం శంకర్, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, సూరం వీరేందర్, గంజి రజనీకాంత్, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు జడలపేట విద్యార్థి అబూ బకర్

చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త:



నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి లో 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు జడల పేట పాఠశాల 10 వ తరగతి విద్యార్థి మహమ్మద్ అబూ బకర్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె వాసంతి తెలిపారు. ఈనెల 13 ,14, 15 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ప్రధానోపాధ్యాయురాలు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ నూకల లింగయ్య లను అభినందించారు. ఎ ఎ పి సి చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయులు మధు, లక్ష్మి , పావని,లావణ్య, రజిత, శరత్ బాబు,రఘుపతి, రజిత లు అభినందించిన వారిలో ఉన్నారు.

నకిలీ నంబర్ ప్లేట్ తో తిరుగుతున్న నాగరాజు పై కేసు నమోదు

చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనానికి నకిలీ నంబర్ ప్లేట్ వేసి తిరుగుతున్న ఎలమాద్రి నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. శనివారం ఎస్సై 2 ఓం పాల్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈ విషయం బయటపడినట్లు చెప్పారు. వాహనాన్ని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

పేద ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది...

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...

టేకుమట్ల నవంబర్ 14 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి దేహముగా పనిచేస్తుందని. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలలో 173 మంది నూతన చేయూత పెన్షన్ ఉత్తర్వులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఆరులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నూతన చేయూత పెన్షన్ ఉత్తర్వుల ద్వారా 173 మంది లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడం సంతోషకరమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలకు బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని బోధ కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఏ అధికారి బాలకృష్ణ, స్థానిక తహసిల్దార్ సరూప రాణి, ఎంపీడీవో వసంతరామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కుర్రె మల్లయ్య, సర్పంచులు కూర రాజిరెడ్డి, గంధం సారయ్య, వంగ మమత శ్రీధర్, సంఘీ అంజలి, దిలీప్ రెడ్డి, వ్యాషణ వేణి శ్రీలేఖ సతీష్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ సంస్కృతులకు ప్రభావితం కాకూడదు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవన్ కుమార్

**రేగొండ నవంబర్ 14 ప్రభాతవార: ** విదేశీ సంస్కృతులకు ప్రభావితం కాకుండా మన సంప్రదాయాలకు లోబడి జీవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రేగొండలోని కేజీబీవీ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి ప్రభావాలకు లోను కావద్దని, స్వీయ సంరక్షణ పాటించాలని సూచించారు. జాగ్రత్తగా జీవించాలని, ఎటువంటి నేరాల్లో బాధితులు కాకూడదని తెలిపారు. జీవితంలో చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మనోరమ, రేగొండ సెకండ్ ఎస్ఐ హేమలత, సూపరింటెండెంట్ రఘురామ్, కోర్టు సిబ్బంది అంబాల దేవేందర్, రమేష్, రాజ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,నవంబర్14,ప్రభాతవార్త:

టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధాని, భారత స్వతంత్ర పోరాట నాయకుడు, మంచి రచయిత, పండితుడు, చరిత్రకారుడు గాంధీ నెహ్రూ కుటుంబాలకు చెందిన శక్తివంతమైన రాజకీయ నాయకుడు, పిల్లలు ఆయనను ప్రేమగా చాచా నెహ్రూ అని కూడా పిలుస్తారన్నారు. నెహ్రూ భారతదేశానికి స్వతంత్ర అనంతరం అనేక సంస్కరణలను తీసుకువచ్చి పంచవర్ష ప్రణాళిక, బహుళార్థ సాధక ప్రాజెక్టులు, ఎన్ఐటి, ఐఐటి, వంటివిద్య సంస్థలు ఆల్ ఇండియా మెడికల్ ఇన్స్టిట్యూట్స్, డిఆర్డిఏ బిహెచ్ ఈఎల్ వంటి జాతీయ ఇండస్ట్రీస్,వ్యవసాయానికి కావలసిన కాలువల నిర్మాణం ప్రాజెక్టుల నిర్మాణం కావించి భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలిపారని, అలాగే వారి తదనంతరం వారి కూతురు ఇందిరాగాంధీ భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా పనిచేశారని తరువాత ఇందిరా గాంధీ పుత్రుడు రాజీవ్ గాంధీ కూడా భారతదేశ అభివృద్ధి కోసం అనునిత్యం కష్టించి ప్రధానమంత్రిగా



పనిచేశారని, అంతేకాకుండా ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ దేశ ప్రజానీకం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారని వారి త్యాగాలను దేశ ప్రజలు ఏనాటికి మరిచిపోరని అన్నారు. రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికలలో వారి వారసుడైన రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా ఎన్నుకోవాలని దేశ ప్రజలకు కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సీనియర్ నాయకులు ఎండి.అరుణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నీరుటి లక్ష్మినారాయణ, మహబూబాబాద్ అర్బన్ ఎస్టి సెల్ అధ్యక్షులు తేజావత్ శంకర్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మల శ్రీను, సర్వాది దిలీప్, చిదిరాలఅరుణ జ్ఞానేశ్వర్, పద్మం ప్రవీణ్, చెన్నా సీతారాములు 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎట్ల రమేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి పద్మజ, చెన్నూరి విజయలక్ష్మి, ఎస్.కె గపూర్, కొత్త యుగంధర్ భువనగిరి నరసింహారావు, సిరిపురం వీరన్న, దేశెట్టి మల్లయ్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల, అభిమానులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్‌ను కించపరిస్తే సహించేది లేదు

-సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్యా రవి నాయక్



బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14:

లంబాడీ బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్‌పై డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్యా రవి నాయక్ అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని బంజారా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బంజారా సమాజ ఆధ్యాత్మిక విశ్వాసాలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధాకరమని సమాజ సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. గిరిజన సమాజాల మధ్య చిచ్చుపెట్టకుండా ఐక్యతను కాపాడాలని, గిరిజనుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. తమ ఆరాధ్య దైవంపై అనుచిత వ్యాఖ్యలు కొనసాగితే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వశ్యా సాధు, బోడా రమేష్ నాయక్, మూడ్ వీరన్న నాయక్, ధరావత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చర్యలు

బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14:



బయ్యారం గ్రామ ప్రజలకు విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను సరిచేయడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న లూజ్ వైరింగ్‌ను సరిచేసే పనులను చేపట్టారు. సర్పంచ్ గుగులోతు శాంతి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ, విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు,వేలాడుతున్న విద్యుత్ తీగలను గుర్తించి వాటికి మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, తాటి జనార్దన్, బీరెడ్డి శ్రీనివాస్, పెద్ద బుజ్జి, వీరభద్రం, పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అన్నపూర్ణ మెస్ ప్రారంభించిన డాక్టర్ ప్రమీల

-పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు



మరిపెడ,నవంబర్14, ప్రభాత వార్త:

మరిపెడ పట్టణ శివారులోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై మదర్సా ఎదురుగా గంధసిరి భిక్షపతి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అన్నపూర్ణ మెస్ వెజ్ అండ్ నాన్‌వెజ్ హోటల్‌ను శనివారం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ సతీమణి డాక్టర్ జాటోత్ ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె హోటల్‌ను ప్రారంభించి నిర్వాహకుడు గంధసిరి భిక్షపతికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ప్రారంభించిన శ్రీ అన్నపూర్ణ మెస్ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, వ్యాపార రంగంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు. మరిపెడ పట్టణ పరిసర ప్రాంతాల్లో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం స్థానికంగా ఉపాధి అవకాశాలు, వ్యాపార అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ కాదు... కాంగ్రెస్ పార్టీ సమ్మిట్

గార్ల,నవంబర్14,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ పేరుతో 14న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ కార్యక్రమమేనని నియోజకవర్గ బిజెపి నాయకులు గుండెబోయిన నాగమణి ఒక ప్రకటనలో ఆరోపించారు.భారత్ సమ్మిట్ అంటే భారత ప్రభుత్వ అధినంలో నిర్వహించే కార్యక్రమం దేశ ప్రధాని, భారత రాష్ట్రపతి, విదేశాంగ మంత్రి, విదేశీ వ్యవహారాల కార్యదర్శి మొదలగు వారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం. కాని వారు ఎవ్వరు లేకుండా, భారత ప్రభుత్వానికి సంబంధం లేకుండా నిర్వహించే కార్యక్రమం ఎలా భారత్ సమ్మిట్ అవుతుందని ఆమే ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీ విదేశీ వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం ఇది కాంగ్రెస్ పార్టీ సమ్మిట్ అవుతుందని, భారత్ సమ్మిట్ పేరుతో తెలంగాణ ప్రజలను దేశ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేయడమేనని పేర్కొన్నారు. భారత్ సమ్మిట్ 2026 పేరుతో 70 దేశాల నుండి వస్తున్న వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులకు పెద్ద స్టార్ హోటల్ లో భస, భోజనం చేయుట తెలంగాణ ప్రజాధనం సుమారు 100 కోట్లు వృధా చేయటమే అవుతుందని ఆరోపించారు. ఇది రాహుల్ గాంధీ మెప్పు కోసమే ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ కార్యక్రమాని భారత్ సమ్మిట్ 2026 పేరుతో నిర్వహిస్తున్నారే తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీని వలన ఎలాంటి ప్రయోజనం లేదని ఆమే స్పష్టం చేశారు. ఈ కాంగ్రెస్ పార్టీ సమ్మిట్ కు అయ్యే ఖర్చు కాంగ్రెస్ పార్టీనే భరించాలని ఆమే డిమాండ్ చేశారు.



బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్ 14:

బాలల భవిష్యత్తుకు విద్యే పునాది అని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ అన్నారు.శనివారం సాయంత్రం గ్రామంలోని ఎస్సీ కాలనీలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దార రఘుపతి,పిడతల మనోహర్,ఉల్లోజు సైదులు,ఇర్రి భిక్షం,దుండ్ర ముత్తయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్-2026లో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్



మరిపెడ,నవంబర్14,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక భారత్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్లి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వేంనరేందర్ రెడ్డితో కలిసి వారు సమ్మిట్‌లో పాల్గొని, వివిధ సమావేశాలు, చర్చా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. భారత్ సమ్మిట్ వేదికగా రాష్ట్ర, దేశ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహించిన చర్చలను వారు ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి, రామసహాయం రఘునందన్ రెడ్డి, గండ్ర నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌తో తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపు

కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి

బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14:



తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌పై బీజేపీ నాయకులు చేస్తున్న విమర్శలు సమంజసం కాదని బయ్యారం కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు తీసుకొచ్చే కార్యక్రమాలను రాజకీయ కోణంలో మూడటం తగదని హితవు పలికారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖులు ఒకే వేదికపై సమావేశమై అభివృద్ధి, ఇతర కీలక అంశాలపై చర్చించేందుకు ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, తెలంగాణ గౌరవాన్ని పెంపొందించేందుకు చేపట్టే కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి

నర్సింహులపేట నవంబర్ 14 ప్రభాతవార్త :



గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నరసింహ పురం బంజర గ్రామంలో సర్పంచ్ బాబురావు అధ్యక్షతన నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ బిల్డింగు వివో బిల్డింగ్ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల మాజీ అధ్యక్షుడు జినకల రమేష్, సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు దసురు నాయక్ ఉపసర్పంచ్ నీలం లక్ష్మీ శివయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలం వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిలాల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాచా నెహ్రూ జన్మదిన వేడుకలు

నెల్లికుదురు నవంబర్ 14 ప్రభాతవార్త:



భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో శనివారం ఘనంగా జరిపారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ చాచా నెహ్రూ కు చిన్నారులంటే అమితమైన ప్రేమ ఉండేదని అందుకే ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు వేరు వేరు గా జరిగిన ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు చిర్ర యాకాంతం గౌడ్,మాదరి ప్రశాంత్,పులి వెంకన్న, బండి శ్రీను, యాసం సంధ్య, కత్తుల కళ్యాణి, రాధ, చైతన్య, జ్యోతి, పద్మ, మమత, కరుణ, హేమలత, సోమన్న, అశోక్, జనార్దన్ రెడ్డి,భాస్కర్, ఉప సర్పంచ్ లు,పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నెల్లికుదురు నవంబర్ 14 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన హెచ్ రాములు గ్రామంలో ఒక పండుగ సందర్భంగా డప్పు కొడుతూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందగా శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకత్వం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ పులి వెంకన్న మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు అందరూ కలసి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు మండల కేంద్రంలో పేద వర్గానికి చెందిన వారు ఆపదలో ఉన్న కుటుంబాలకు తోచిన ఆర్థిక సహాయం చేస్తున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, వార్డు సభ్యులు హెచ్ కృష్ణమూర్తి ఐత ఉపేందర్ మాజీ సభ్యులు హెచ్ రవి రంగస్వామి సీనియర్ నాయకులు బొల్లం వెంకటయ్య డా. హెచ్ భరత్ పాల్గొన్నారు.

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతాం

- సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బాబురావు

నరసింహుల పేట నవంబర్ 14 ప్రభాతవార్త:



డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో నరసింహుల పేట మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దామని సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బాబురావు అన్నారు. శనివారం మండలంలోని నరసింహాపురం బంజర గ్రామంలో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ కార్యాలయం విలేజ్ ఆర్గనైజేషన్ వివో కార్యాలయం భవనాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు ఆదర్శంగా తీర్చినందుకు ఎమ్మెల్యే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాబోయే రెండు సంవత్సరాల్లోపు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను ఎమ్మెల్యే పాలకవర్గం అధికారులు ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది మండలాన్ని అభివృద్ధి దిశగా తీర్చేందుకు సమిష్టిగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ ఉపసర్పంచ్ నీలం లక్ష్మి శివయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలం వెంకన్న వార్డు సభ్యులు సైదులు వీరన్న వెంకన్న రమేష్ కార్యదర్శి ఉమేష్ వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్ మండల కార్యదర్శి అనిల్ నాయక్ గ్రామ పెద్దలు నరసయ్య వెంకన్న శీను రామచంద్రు మంగ్యా తదితరులు పాల్గొన్నారు.



జీపీ, వీవో నిర్మాణంతో గ్రామీణ పాలన మరింత సులభతరం

- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోతు బాబురావు

నర్సింహులపేట నవంబర్ 14 ప్రభాతవార్త: నూతన గ్రామపంచాయతీ, మహిళా సమాఖ్య (వీవో) భవనాల నిర్మాణంతో ప్రజలకు పాలనా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోతు బాబురావు అన్నారు. శనివారం మండలంలోని నరసింహపురం బంజరలో జీపి భవన భవనానికి సుమారు రెండు గుంటల స్థలాన్ని రావణబోయిన సైదులు జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకన్న, జగదీష్ అందజేశారు. రూ.30 లక్షల వీబీజీ రామ్ నిధులతో చేపట్టనున్న నూతన గ్రామపంచాయతీ భవనం, మహిళా సమాఖ్య (వీవో) భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ సహకారంతో మండలంలోని పలు గ్రామపంచాయతీలకు నూతన భవనాలు మంజూరవుతున్నాయని తెలిపారు. వీటి నిర్మాణం పూర్తయితే గ్రామాల్లో పాలనా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు మహిళా సంఘాల కార్యకలాపాలకు ప్రత్యేక వసతి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, మాజీ అధ్యక్షుడు జినుకల రమేష్, సమన్వయ కమిటీ చైర్మన్ దస్రు నాయక్, పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ భర్త హరిలాల్, ఉపసర్పంచ్ నీలం లక్ష్మి శివయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలం వెంకన్న, వార్డు సభ్యులు సైదులు, వీరన్న, వెంకన్న, రమేష్, కార్యదర్శి ఉమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్, మండల కార్యదర్శి అనిల్ నాయక్, నాయకులు నర్సయ్య, వెంకన్న, శ్రీను, రామచంద్రు, మాంగ్య పాల్గొన్నారు.



తొర్రూరు వార్త

భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన మహా గొప్ప నాయకుడు జోహార్ లాల్ నెహ్రూ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి

నరసింహుల పేట నవంబర్ 14 ప్రభాతవార్త:



భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన మహా గొప్ప నాయకుడు తొలి ప్రధానమంత్రి ఆధునిక భారతదేశ నిర్మాత పండిత్ జవహర్లాల్ నెహ్రూ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో జయంతి వేడుకలు పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ప్రధానమంత్రిగా ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులు వేయడంతో పాటు విద్యా విజ్ఞాన శాస్త్ర పరిశ్రమలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అభివృద్ధికి విశేష కృషి చేశారని ఇలాంటి మహా గొప్ప వ్యక్తి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జినికల రమేష్, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ దాసు నాయక్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహబూబ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, చిర్ర సతీష్ గౌడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి సర్పంచులు ఉప్పలయ్య లచ్చు సోనియా ఉప సర్పంచ్ చుక్క వేణు కాశ యాకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల కుర్తి అశోక్ రెడ్డి ఎండి మున్వర్ ఉంగరాల మధు డాన్ యాకన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందజేత

- హుస్సేన్ నాయక్ ఔదార్యం

నెల్లికుదురు నవంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని నైనాల, రత్తిరామ్ తండా గ్రామాల కు చెందిన దివ్యాంగులు గుగులోతు ఉమ్లా, ఆకుల రేణుక కు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోత్ హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా ట్రై సైకిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి గుగులోతు మదన్ లాల్, మండల నాయకులు తోట రమేష్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని, వారు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా తమ రోజువారీ పనులు చేసుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు హుస్సేన్ నాయక్ అందించడం అభినందనీయమని అన్నారు దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారికి అవసరమైన సహాయక పరికరాలు అందించేందుకు కృషి చేస్తున్న ఆయనకు రేణుక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నైనాల గ్రామ పార్టీ అధ్యక్షులు లింగయ్య జిల్లా నాయకులు చట్ల సంతోష్ తోట సురేష్,నిమ్మకంటి యాకన్న,ఏర్పుల వీరస్వామి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు జాతీయమహాసభల జయప్రదం చేయాలి

- ప్రచార జాతలో జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న

గార్ల,నవంబర్14,ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీన నల్గొండ జిల్లా



కేంద్రంలో జరగనున్న 36వ అఖిల భారత కిసాన్ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న పిలుపునిచ్చారు. జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాత శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమైందని విమర్శించారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం పెట్టుబడిపై 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన హామీలలో ఏ ఒక్కటీ నిలబెట్టుకోకుండా కేంద్రం రైతులకు ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సాగిన రైతు ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ ప్రధాన పాత్ర పోషించిందని ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభ కు ప్రతి గ్రామం నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభ లను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బ వెంకటరెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, గుండెటి వీరభద్రం, నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ ప్రచార జీపు జాతకు సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి సంఘీభావం తెలిపి మాట్లాడారు.

రైతు ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా సహకార సంస్థలు

- సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్

గార్ల,నవంబర్14,ప్రభాతవార్త:

పంట కాలంతో పాటు రైతుల అవసరాలకు తగ్గట్టుగా సహకరిస్తూ రైతు ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా సహకార సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయని ప్రాథమిక వ్యవసాయం సహకార పరపతి సంఘం చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ అన్నారు. 73వ అఖిలభారత జాతీయ సహకార వారోత్సవాల పురస్కరించుకొని స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో సహకార వారోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సొసైటీ డైరెక్టర్లతో కలిసి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నండి 20 వరకు సహకార వారోత్సవాలను జరుపుతున్నట్లు తెలిపారు. పంట కాలాల్లో సబ్సిడీలపై నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుమందులు, చేతికి అందిన పంట తడిసిపోకుండా దాన్యం పట్టాల ను అందిస్తున్నారు. చేతికి అందిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించి దాన్యం కొనుగోలు చేపట్టి సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేయడం, వేస్తున్న పంటలపై సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంశాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ రైతంగానికి కొండంతండగా సహకార సంస్థలు ఇస్తున్నాయని కొనియాడారు. పంటలకు కావలసిన రుణాలను రైతులకు అందిస్తూ పంటలను పండించుటకు చేయూత నందిస్తుందన్నారు. సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయని రైతులు సక్రమంగా సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలో సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గడ్డిపాటి రాజారావు, నాదెళ్ల శ్రీనివాసరావు, నాదెళ్ల రామారావు, రైతులు, సంఘం సీఈవో సింగు వెంకటేశ్వర్లు, సిబ్బంది దారా భీముడు, హనుమంతుల రవికుమార్, చంద్రశేఖర్, తదితరులున్నారు.



బాలల దినోత్సవ వేడుకలు

గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:



భారత తొలి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మండలంలోని విద్యాసంస్థల్లో శనివారం బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సమావేశాలు ఏర్పాటు చేసి బాలల హక్కుల గురించి వివరించారు. నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకులు కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. బాలల దినోత్సవ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రైతులకు పెసర విత్తనాల పంపిణీ

మరిపెడ,నవంబర్14,ప్రభాత వార్త:



ఎన్ఎఫ్ఎస్ఎం పప్పుధాన్యాల పథకంలో భాగంగా శనివారం మరిపెడ మండల కేంద్రంలో రైతులకు పెసర విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పాల్గొని రైతులకు పెసర విత్తనాలను అందజేశారు. పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు మెరుగైన దిగుబడులు సాధించేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వీరాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ బాణోతు వెంకన్నకు ఘన సన్మానం

మరిపెడ,నవంబర్14,ప్రభాతవార్త: మరిపెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బాణోతు వెంకన్నకు స్థానిక నాయకులు



ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా మరిపెడ పట్టణ అధ్యక్షుడు బానోతు రాంలాల్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరిపెడ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబరీష్, మెంచు అశోక్, కోఆప్షన్ సభ్యులు గుండగాని వెంకన్న, సయ్యద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాలే భావితరాలకు స్ఫూర్తి

-సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్

బయ్యారం,ప్రభాతవార్త,నవంబర్14: భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగారం గ్రామంలో ఆయన చిత్రపటానికి సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ ఆశయాలను స్మరించుకుంటూ బాలల దినోత్సవ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చుంచు మమత, వార్డు సభ్యుడు బాధవత్ లల్యా నాయక్, పంచాయతీ కార్యదర్శి బాధవత్ సరిత, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు గంగావత్ పద్మ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్త చుంచు సుగుణ, పంచాయతీ సిబ్బంది, చిన్నారులు, యువకులు పాల్గొన్నారు.



నేడు బిర్సా ముండా జయంతి

కొత్తగూడ నవంబర్ 14 ప్రభాతవార్త:



ప్రతీ గిరిజన బిడ్డ తెల్సుకోవాల్సిన విప్లవ చరిత్ర చెక్కిన ఒక యోధుడి చరిత్ర.. బిర్సాముండా భారతీయ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా (1875 నవంబరు15 -1900 జూన్) ముండా తెగకు చెందిన భారతీయ ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు.19వ శతాబ్దం చివరలో బ్రిటిష్ రాజ్ సమయంలో బెంగాల్ ప్రెసిడెన్సీ (ప్రస్తుతం జార్ఖండ్)లో వెలిసిన తెగ మత మిలీనేరియన్ ఉద్యమానికి ఆయన నాయకత్వం వహించాడు. దీనివల్ల భారత స్వాతంత్ర్య ఉద్యమం చరిత్రలో ఆయన ముఖ్యమైన వ్యక్తిగా మారాడు. ఈ సందర్భంగా నవంబర్ 15న బిర్సా ముండా జయంతిని జరుపుకుంటారు.

వ్యాసరచన పోటీల్లో యశ్వంత్ ప్రతిభ

గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:



జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గూడూరు బాలుర హై స్కూల్ విద్యార్థి కె యశ్వంత్ రాజ్ తన ప్రతిభను ప్రదర్శించి ప్రథమ బహుమతి సాధించాడు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత అనే అంశంపై మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కాగా ఈ పోటీలో పాల్గొన్న గూడూరు బాలుర హై స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి కె యశ్వంత్ రాజ్ ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. ఈ మేరకు ఆ పాఠశాల హెచ్ఎం ఎస్ సత్యనారాయణ, గైడ్ టీచర్ జి వెంకటేశ్వర్లుతో పాటు ఉపాధ్యాయ బృందం యశ్వంత్ రాజ్ ను అభినందించారు.

శ్రీ స్వామి అయ్యప్పన్ అన్న సంతర్పణ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మరిపెడ,నవంబర్14,ప్రభాతవార్త:

శ్రీ స్వామి అయ్యప్పన్ అన్నసంతర్పణ సమితి ఆధ్వర్యంలో శనివారం మరిపెడ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కుటీరంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రమేష్ గురుస్వామి, సంపత్ గురుస్వామి, అన్నదాన కమిటీ చైర్మన్ తల్లాడ అశోక్ స్వామి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దాతలు ఇస్లావత్ శివ, సౌందర్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 200 మంది అయ్యప్ప, శివ, ఆంజనేయ దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. దీక్షా స్వాములతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు జాటోత్ వెంకటేష్ స్వామి, పరశురాములు స్వామి, నిరంజన్ రెడ్డి స్వామి, ప్రదీప్ రెడ్డి స్వామితో పాటు పలువురు గురుస్వాములు, దీక్షా స్వాములు పాల్గొన్నారు.



వినికిడి లోపం ఉన్నవారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలి

కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్సను మరింత ఖర్చు తగ్గించి పేదలకు చేరువ చేయాలి

క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించేలా ఆసుపత్రుల్లో సమర్థవంతమైన స్క్రీనింగ్ వ్యవస్థ ఉండాలి

వైద్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నవంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో మెరుగైన చికిత్స అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఖరీదైన చికిత్సలను మరింత ఖర్చు తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు చేరువ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వైద్య రంగంలో నిరంతర పరిశోధనలు, వ్యాధుల మూలకారణాల గుర్తింపు, ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సేవకా రీజెన్సీ, రాయల్ డెక్కన్ హోటల్స్‌లో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఈఎన్‌టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఎవోఐ తెలంగాణ సహకారంతో నిర్వహించిన 'సి ఐ ఫ్రంటియర్స్-2026' సదస్సుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ వైద్య రంగానికి విశేష సేవలందించిన సీనియర్ వైద్యులు, నిపుణులు ఇక్కడ ఉండటం గర్వకారణమన్నారు. సీనియర్ వైద్యుల అనుభవం, మార్గదర్శకత్వం యువ వైద్యులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక వ్యాధులకు లక్షణాల ఆధారంగా చికిత్స అందిస్తున్నప్పటికీ, వ్యాధి అసలు కారణాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా వైద్య పరిశోధనలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. పేషెంట్‌కు తాత్కాలిక ఉపశమనం కల్పించడమే కాకుండా, పూర్తి ఆరోగ్యాన్ని అందించే చికిత్సా విధానాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పర్యావరణ కాలుష్యం, ఆహార కల్తీ, ప్లాస్టిక్ వినియోగం, మైక్రోప్లాస్టిక్స్ వంటి అంశాలు ప్రజారోగ్యంపై చూపుతున్న ప్రభావాలపై కూడా వైద్యులు పరిశోధనలు చేయాలని సూచించారు.

క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకమని, ఇందుకోసం ప్రభుత్వ వైద్య వ్యవస్థలో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని ఎంపీ స్పష్టం చేశారు. క్యాన్సర్ ముదిరిన తర్వాత చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, దీనివల్ల బాధిత కుటుంబాలతో పాటు ప్రభుత్వంపైనా ఆర్థిక భారం పడుతుందన్నారు. అదే వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని వివరించారు. పార్లమెంటరీ స్థాయి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిటీలో సభ్యురాలిగా ఉన్న తాను ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పేరుకే పరిమితం కాకుండా, ప్రజలకు వాస్తవంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల్లోనూ గొంతు క్యాన్సర్ వంటి వ్యాధులు కనిపిస్తున్న నేపథ్యంలో, క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు పరీక్షలు, నివారణ చర్యలను అన్ని శాఖలు సమన్వయంతో చేపట్టాలని కోరారు.

కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స ఖరీదైనది

ప్రస్తుతం ప్రైవేటు వైద్య రంగంలో ఈ చికిత్సకు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ వైద్య వ్యవస్థలోనూ ఒక కేసుకు సుమారు రూ.6 లక్షల వ్యయం అవుతోందని ఎంపీ కడియం కావ్య తెలిపారు. పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఈ చికిత్స ఎంతో ప్రయోజనకరమని, అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్కరూ ఈ అవకాశాన్ని కోల్పోకూడదన్నారు. భవిష్యత్తులో ఈ చికిత్స ఖర్చు మరింత తగ్గి, ప్రభుత్వానికి ఆర్థిక భారం కాకుండా, పేద కుటుంబాలకు సైతం సులభంగా అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఫౌండేషన్ ప్రతినిధులను, ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ కామేశ్వరన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సుదీప్, డాక్టర్ ద్వారకనాథ్, డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రణవీర్ సింగ్, డాక్టర్ ఏకనాథం తదితరులను పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-కలెక్టర్ సత్యశారద



నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:

బాలలకు సమాన అవకాశాలు కల్పించి, వారి హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నర్సంపేటలోని సంజీవని బాలల సంరక్షణ కేంద్రంలో నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే బాలల వారోత్సవాలను శనివారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలలకు నాణ్యమైన విద్య, వైద్యం, పౌష్టికాహారం, రక్షణ కల్పించాలని సూచించారు. అనంతరం చిన్నారులతో కలిసి కోకో, కబడ్డీ తదితర పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. వైద్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి ఆర్డీవో ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారిణి రాజమణి, డీసీపీఓ కళ్యాణి, సంజీవని ఆశ్రమ నిర్వాహకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డా:అమ్మినకు, నారం శెట్టి జాతీయ బాలసాహిత్య పురస్కారం

ప్రభాత వార్త వాజేడు:



వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకులు, ప్రముఖ బాల సాహితీ వేత్త డా: అమ్మిన శ్రీనివాసరాజు కు 2026 సంవత్సరంకు గాను నారంశెట్టి జాతీయ స్థాయి బాలసాహిత్య పురస్కారం ప్రకటించారు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన మన్యం జిల్లా పార్వతీపురం లోని "నారం శెట్టి బాల సాహిత్య పీఠం" ప్రతి ఏటా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు బాలసాహితీవేత్తలకు జాతీయస్థాయి బాల సాహిత్య పురస్కారం ఇస్తున్నారు, అందులో భాగంగా 2026 సంవత్సరానికి తెలంగాణకు చెందిన డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజును ఈ పురస్కారం కోసం ఎంపిక చేశారు, వచ్చే నెలలో జరగబోయే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కార గ్రహీతకు 6000 రూపాయల నగదు జ్ఞాపికతో సత్కరించనున్నట్టు సాహిత్య పీఠం వారు తెలియజేశారు, కళాశాలకు చెందిన తెలుగు ఉపన్యాసకునికి రాష్ట్రస్థాయి పురస్కారం లభించడం పట్ల ప్రధాన చార్యులు మరియు కళాశాల ఉపన్యాసక బృందం అభినందనలు తెలియజేశారు, మండలానికి చెందిన పరిశోధకరచయితకు లభించిన గౌరవానికి గాను మండలంలోని విద్యావేత్తలు అధికారులు ఆయనను అభినందించారు.

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేయాలి

మేకల రవి సంతాప సభలో సిపిఐ నేతలు పల్లా, కూనంనేని



వరంగల్ సిటీ నవంబర్ 14 ప్రభాతవార్త

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ శివ నగర్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ జిల్లా కార్యదర్శి మేకల రవి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల రవి చిత్ర పటానికి పల్లా వెంకట్ రెడ్డి, కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షక హక్కుల పరిరక్షణ కోసం రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని సూచించారు. వరంగల్ జిల్లాలో 40 ఏండ్లుగా నిస్వార్థంగా ఒకే జెండా కింద పనిచేసిన మేకల రవి మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. పేదలను సమీకరించి భూ పోరాటాలు నిర్వహించి భూకబ్జాదారులను, అనేక కేసులను ఎదుర్కొని అనేక కాలనీలు నిర్మించి పేదలకు సిపిఐ నాయకత్వంలో ఇండ్ల స్థలాలు ఇప్పించారని కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల ఉద్యమాలకు ప్రాధాన్యత పెరిగిందని, ప్రజలకు కమ్యూనిస్టుల పట్ల, వారి పోరాటాల పట్ల అభిమానం పెరుగుతున్నదని చెప్పారు.

కానీ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కమ్యూనిస్టుల ప్రభావాన్ని తట్టుకోలేక పోతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ ఎన్నికలలో గెలుపొందిన ఎంప్లాయీస్ యూనియన్ ప్రభావాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. రేపు జరిగే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా సిపిఐ ని గెలిపించటానికి కృషి చేయాలని కోరారు. వరంగల్ నగరంలో అనేక కాలనీల నిర్మాణంలో ఎంతో పట్టుదలతో ముందుకు సాగిన మేకల రవి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రధాన భూమిక పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, కర్రె బిక్షపతి, నేదునూరి జ్యోతి, సీనియర్ నాయకులు టి. వెంకట్రాములు, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, తోట మల్లికార్జున రావు, తోట బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, సిపిఎం నాయకులు దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిలువేరు శ్రీనివాస్, మేకల రవి సతీమణి రేణుక, కుమార్తెలు వైష్ణవి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.





ఏడాది గడుస్తున్నా ప్రారంభంకాని రోడ్డు నిర్మాణ పనులు..

- మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో..
- రహదారుల దుస్థితిపై బిఆర్ఎస్ నాయకుల ఆవేదన..
- పలుగుల-కుంట్లం రహదారి పనులు వెంటనే ప్రారంభించాలి..
- బీఆర్ఎస్ నాయకుల పాదయాత్రతో కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరవాలి..

మహాదేవపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పలుగుల-కుంట్లం గ్రామాల ప్రధాన రహదారి ఏండ్లుగా గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి దుస్థితిని నిరసిస్తూ కుంట్లం, పలుగుల గ్రామాల ప్రజలతో కలిసి నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలో ప్రధాన రహదారుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండటం విచారకరమని వారు అన్నారు . రహదారి నిర్మాణ పనుల కోసం మంత్రి శిలాఫలకం వేసి ఏడాది గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

- గుంతల రహదారితో ప్రయాణికులకు ఇక్కట్లు..

గుంతలతో నిండిన రహదారిపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించి పలుగుల-కుంట్లం ప్రధాన రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రహదారిని నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడప సమ్మయ్య, కాళేశ్వరం మాజీ ఉపసర్పంచ్ ఆరుట్ల పవన్, వార్డు సభ్యులు నిట్టూరి మహేష్, సీనియర్ నాయకులు లేతకరి రవి,బర్ల కుమార్, మచ్చ రాజేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమం

నల్లబెల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వీటితో పాటు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సైతం జవహర్‌లాల్‌నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకొని బాలల దినోత్స కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త: నర్సంపేట శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి వివిధ సబ్జెక్టులను బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. అమర్నాథ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ విద్యా శ్రీధర్, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, అకాడమిక్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

పెద్దంపల్లిలో పంచాయతీ నిధులపై విచారణకు డిమాండ్

రేగొండ నవంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోని పెద్దంపల్లి పంచాయతీ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు విచారణకు డిమాండ్ చేశారు. పైప్ లైన్ లీకేజీ, చెట్ల తొలగింపు, మోటర్ కొనుగోలులో ఎంబీ రికార్డుల్లో తేడాలు ఉన్నాయని, గతంలో రూ. 2.10 లక్షల నిధుల వ్యవహారంలో రూ. 1 లక్ష ఇప్పటికీ పంచాయతీ ఖాతాలో జమ కాలేదని ఆరోపించారు. డీపీఓ, కలెక్టర్ విచారణ జరిపి నిధులు రికవరీ చేయాలని కోరారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కాట్రేవుల కుమార్

చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కాట్రేవుల కుమార్ నియమితులయ్యారు. 2001 నుండి ఉమ్మడి చిట్యాల మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ,కుమార్ కీలక భూమిక పోషించారు. ఆయన ఉద్యమంలో చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా అధ్యక్షుడు గట్టన్న తెలిపారు. తన సేవలన్ గుర్తించి, జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పున్నం రవి, నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్, మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు జన్నె యుగేందర్‌లకు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలే ప్రభుత్వ లక్ష్యం..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్లపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన వివిధ సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు, చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 570 మందికి చేయూత పింఛన్లు, 39 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 44 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. చేయూత పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కలుగుతోందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆపద సమయంలో అండగా నిలుస్తోందన్నారు.నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి తాను నిరంతరం అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మీ జవాన్ కు ఘన సన్మానం

చిట్యాల, నవంబర్ 14 ప్రభాతవార్త:



మండలంలోనితిరుమలాపురం గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ గోలకొండ రాజ్ కుమార్ ను గ్రామపంచాయతీలో శనివారం ఘనంగా సన్మానించారు. రాజ్ కుమార్ ఇండియన్ ఆర్మీ లో హవల్దారుగా శ్రీనగర్ లో విధులు నిర్వహిస్తునాడు. ఈ క్రమంలో గత రెండు నెలల క్రితం అక్కడ ప్రమాదవశాత్తు కొండ చర్యలు విరిగి పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇంతకాలం ఆర్మీ ఆసుపత్రి లో చికిత్స పొంది అనంతరం అతని గ్రామానికి తిరిగి వచ్చాడు. ఈ మేరకు శనివారం గ్రామ పంచాయతీ లో సర్పంచ్ జన్నే సురేష్ ఆధ్వర్యంలో రాజ్ కుమార్ ఆరోగ్య విషయాలు తెలుసు కొని విధి నిర్వహణ లో చూపిన ధైర్య సహసలను ప్రశంసించారు. అతనికి మనో ధైర్యం కలిపించి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి సదానందం, ఉపసర్పంచ్ నల్ల అశోక్, గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు పిట్ట సురేష్, గోపగాని సదానందం, నల్ల బుచ్చయ్య, ఎల్లగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో కన్నుల పండుగగా బాలల దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శనివారం బాలల దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. భారత తొలి మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు జరుపుకుంటారు. ఆయా పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులంతా ఈ వేడుకల యొక్క ప్రాధాన్యతను స్మరించుకున్నారు. అలాగే విద్యార్థులకు వివిధ అంశాలపైన క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు చేపట్టిన ఈ వేడుకలు ఎంతో ఆకట్టుకున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లుగా ప్రతి పౌరుడు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు.

నెహ్రూ ఆశయ సాధనకు పాటుపడాలి



చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:

భారత తొలి మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, విజ్ఞానం, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి నెహ్రూ బాటలు వేశాడన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశం నెహ్రూ హయాంలో అభివృద్ధి వైపు ప్రయణించిందన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ముదుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్లు భూక్య గోపాల్‌నాయక్, మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కంది కృష్ణవైతన్యరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ మాదారపు చరణ్, సొసైటి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, నర్సింహారావులు, స్థానికులు చిట్టె లింగయ్య, వెంకటేశ్వర్లు, లక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నర్సంపేట,నవంబర్ 14, ప్రభాతవార్త:



పట్టణంలోని గీతాంజలి డిజి ప్రైమరీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆహార ఉత్సవంలో విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఫణి మోహన్ రావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మధుమేహంపై అవగాహనతోనే ఆరోగ్యకరమైన సమాజం

- ప్రిన్సిపాల్ నవీన్

నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ వైద్య కళాశాల వైద్య నిపుణులు డాక్టర్ బి. శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, వ్యాయామ లోపం వల్ల మధుమేహం ముప్పు పెరుగుతోందని, విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ మధుమేహ లక్షణాలు, దుష్ప్రభావాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, క్రమం తప్పని వైద్య పరీక్షలతో మధుమేహాన్ని నియంత్రించవచ్చని తెలిపారు.కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఎం. రాంబాబు, అధ్యాపకురాలు గ్లోరీ, అధ్యాపకులు రజిత, డాక్టర్ భద్ర భూక్య, బి. రమేష్, డాక్టర్ మోహన్, డాక్టర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయండి

- మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్

నరసింహుల పేట నవంబర్ 14 ప్రభాతవార్త:

నేడు మరిపెడ మండల కేంద్రంలో మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి యూత్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కార్తీక్ కో ఇంచార్జ్ అశ్విని రాథోడ్ హాజరు కావడం జరుగుతుంది అని ఇట్టి కార్యక్రమానికి మండలంలోని యువజన సంఘం కమిటీలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలో 1,187 మందికి చేయూత పింఛన్లు మంజూరు కాగా ఎమ్మెల్యే దొంతి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.మొత్తం 1,187 మందిలో 133 మంది గీత కార్మికులు, 130 మంది ఒంటరి మహిళలు, 638 మంది వితంతువులు, 286 మంది దివ్యాంగులు ఉన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మి, ఆర్డీవో ఉమారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదలు, నిస్సహాయులకు ఆండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 14:

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో,ఊళ్లేంగాల భీమయ్య చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్‌ఖి తరపున ఆర్థిక సహాయం చేసిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు. పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, పెందోట శివ వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, బెల్లి అనూష ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, పశునూరి శ్రీనివాస్, బొమ్మినేని సురేందర్ రెడ్డి, ఊళ్లేంగల శ్రీనివాస్, సంకినేని ఎల్లస్వామి, బాధ సుధాకర్ గ్రామస్థులు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రోమన్ క్యాథలిక్ గురువుకి డాక్టరేట్

కాజీపేట్ మండలం(ప్రభాతవార్త) నవంబర్ 14



కాజీపేట ఫాతిమా నగర్ వరంగల్ రోమన్ కాథలిక్ డయోసిస్ పరిధిలో పనిచేస్తున్న, ప్రముఖకాథలిక్, గురువు. వరంగల్, మేత్రాసన, బిషప్, దుగ్గంపూడి. విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఫాతిమా నగర్‌లో ఉన్న పాస్టోరల్ సెంటర్ డైరెక్టర్ రెవరెండ్, ఫాదర్, తాటికొండ. జోసఫ్, బాధ్యతలు, నిర్వహిస్తున్నారు. పాస్టోరల్ సెంటర్ ద్వారా జరిగే వివిధ ఆధ్యాత్మిక సభలు, ధ్యాన కూటాలు సామాజిక కార్యక్రమాలను ఆయన పర్యవేక్షి స్తూ. విశ్వాసుల ఆధ్యాత్మిక, శిక్షణపాస్టోరల్, కార్యక్రమాలను నిర్వహిస్తూ వరంగల్ డయోసిస్ పరిపాలనలో బిషప్‌కు సలహాలు అందించే కీలకమైన కాలేజ్ ఆఫ్ కన్సల్టర్స్ బృందంలో ఆయన సభ్యుడిగా ఉన్నారు.ఉన్నత చదువుల నిమిత్తం ఫాదర్ తాటికొండ జోసఫ్‌కు ఆంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. మధ్యప్రదేశ్ పీకే యూనివర్సిటీలో ఆంగ్లసాహిత్యంలో ఖిహిస్టోరిజం అండ్ మ్యూజికల్ రియాలిజం ఇన్ సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ అమితావ్ ఘోష్‌ఖి అనే పరిశోధకాత్మక సిద్ధాంత వ్యాసాన్ని202223 విద్యా సంవత్సరంలోపరిశోధకమార్గదర్శకురాలు డాక్టర్ కవిత అగ్నిహోత్రి పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేసిన సందర్భంగా డాక్టరేట్ లభించింది. ఈ డాక్టరేట్ పొందినందుకు గాను వరంగల్ రోమన్ క్యాథలిక్ డయోసిస్ పరిధిలో మతగురువు, మఠకన్యలు, విశ్వాసులు, సంఘ కాపరులు,బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు,అభినందనలు తెలిపారు.

నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ సారంగపాణి

వర్ధన్నపేట/నవంబర్ 14 ప్రభాతవార్త:



మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం దేశ అభివృద్ధికి నెహ్రూ విశేష కృషి చేశారని విద్యా, విజ్ఞాన, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పునాదులు వేశారని గుర్తుచేశారు. నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తు అని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులు నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణిరాజేందర్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గీసుగొండ నవంబర్ 14 ప్రభాతవార్త:



వరంగల్ జిల్లా జడ్పీహెచ్ఎస్ గీసుగొండ లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులూ ఈ ఒక్కరోజు ఉపాధ్యాయులుగా నటిస్తూ వారి అనుభవాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని గా రిషిత పదవ తరగతి విద్యార్థిని వ్యవహరించారు. టి ఇందు,హరిప్రియ, కౌశిక్, భావన,శృతి,స్నేహ, హర్షవర్ధన్,ప్రవస్య, యశ్వంత్ పిఈటి ఇందు, అటెండర్ జెట్టి శివ డీఈఓ రామ్ చరణ్ దీప్తి,ఈవో గ వర్షిత్ వ్యవహరించారు.ఈ సమావేశంలో సభాధ్యక్షులు ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ, ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, ఉపసర్పంచ్ ప్రమోద్ కుమార్, ఏఐసి చైర్మన్ మమత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు పద్మ స్వయం పరిపాలన దినోత్సవం వలన పిల్లలు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.అలాగే వారి నాయకత్వ లక్షణాలు పెంపొందించ బడతాయి. ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థుల స్టేజ్ ఫియర్ పోతుందని చక్కగా మాట్లాడే తత్వం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి క్రమశిక్షణ గల వ్యక్తులుగా తయారవుతారని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేసి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

వేలేరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎసిపి ప్రశాంత్ రెడ్డి..



వెలేరు నవంబర్ 14 ప్రభాతవార్త:

ఈరోజు వార్షిక తనిఖీలో భాగంగా గౌరవ ఏసీపీ, కాజీపేట గారు వేలేరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను, క్రైమ్ రేటును క్షుణ్ణంగా పరిశీలించి, పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షి ంచారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై, ఎస్ఐ గారికి మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి అక్రమ రవాణా మరియు వినియోగం, సైబర్ నేరాలు తదితర అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు హౌస్ సిస్టం నిమ్మల శ్రీనివాస్



కాజీపేట్ మండలం(ప్రభాతవార్త):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హౌస్ సిస్టం అండ్ స్టూడెంట్స్ కౌన్సిల్ కార్యక్రమంలో భాగంగా బాలల దినోత్సవం సందర్భంగా కాజీపేట జాగీర్ దర్గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. మాక్ ఎన్నికల ద్వారా ఎన్నికైన హౌస్ లీడర్స్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లతో ప్రత్యేక యూనిఫాంలో పరేడ్ నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖసామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ బాలల దినోత్సవ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవర్చుకునేలా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో నేర్చుకున్న నాయకత్వ లక్షణాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులు ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎం.ఎం. స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయుల ప్రసంగాలు, విద్యార్థుల పాటలు, నృత్యాలు, స్కిట్లతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ కట్కూరి శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు బి. సతీష్ పాల్, ఫిజికల్ డైరెక్టర్ డి. వేణుగోపాల్ రెడ్డి, ఎన్. రాజు, బి. సునీత, టి. రాంగోపాల్, ఎం.డి. షంషుద్దీన్, ఎస్. రాహుల్, వరలక్ష్మి, ఛాత్రోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు నెరవేరుతాయి



శాంతారామ్ కర్ణ

హసన్ పర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త:

విద్యార్థి దశలో నేర్చుకున్న క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని సుజాత విద్యానికేతన్ ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ అన్నాడు. దేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడాడు. ముందుగా పాఠశాల వ్యవస్థాపకురాలు క్రీస్తు శేషులు ఆకుతోట ఊర్మిళ నాలుగో వర్ధంతిని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు ఆమె పేరు మీద 500 టిఫిన్ బాక్సులను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 66వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శివకుమార్ మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థాపకురాలు 44 సంవత్సరాల క్రితం హసన్ పర్తి లో ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్థాపించడం ఎందరో విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పాఠశాలను తీర్చిదిద్దడం ఆమె ముందు చూపుకు నిదర్శనమని అన్నాడు. ఈ పాఠశాలలో చదివిన వేల మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో వివిధ రంగంలో సేవలు చేస్తున్నారని, మేడమ్ ఆశయాలు ఆదర్శాలకు అనుగుణంగా విద్యను ఆర్జించి సమాజానికి సేవ చేయాలని సూచించినారు.

ప్రిన్సిపాల్ శాంతారాం కర్ణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యతోపాటు పర్యావరణ రక్షణ పై మట్టి వినాయకుల పంపిణీ, గ్రీన్ దీపావళి, మొక్కల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొరె కిరణ్ కుమార్, కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ గతంలో విద్యావ్యవస్థ నేటి విద్యా వ్యవస్థకు చాలా భేదాలు చోటు చేసుకున్నాయని వాటికనుగుణంగా మార్పు చెందుతూ విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. సుజాత విద్యానికేతన్ పాఠశాలలో పర్యావరణానికి పెద్దపీట వేస్తూ విద్యార్థులను సిద్ధం చేయడం కొనియాడ తగిన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ పి వెంకట్ ఈ ప్రవీణ్ రాధాకుమారి సబిహా వై అరుణ మానస గీత జీ సంధ్య సిహెచ్ సంధ్య దేవిక సరిత స్వప్న ప్రవళిక లావణ్య దివ్య రాణి సుచిత్ర పాల్గొన్నారు.

బ్రహ్మశ్రీ అయినవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి 64వ జయంతి



కాజీపేట్ మండలం(ప్రభాతవార్త):

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయ వ్యవస్థాపకులు, జ్యోతిష్య శాస్త్ర పండితులు, సిద్ధాంతి, ఆధ్యాత్మికవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కీ.శే. బ్రహ్మశ్రీ అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి 64వ జయంతి వేడుకలు శనివారం కాజీపేటలోని శ్రీ శ్వేతార్కమూల గణపతి క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువర్యుల కుటుంబ సభ్యులు, ఆలయ సేవకులు, భక్తులు, కార్యకర్తలు, గణపతి దీక్ష సేవకులు, వివిధ రంగాలకు చెందిన కళాకారులు పాల్గొని బ్రహ్మశ్రీ అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, భక్తిపూర్వకంగా శ్రీ గురుపాదుకా పూజ నిర్వహించారు. గురువర్యులు తమ జీవితకాలంలో జ్యోతిష్య శాస్త్రం, పంచాంగ రచన, పురోహిత్యం, సాహిత్యం, జర్నలిజం, దేవాలయ సేవ, భారతీయ సంస్కృతి పరిరక్షణ వంటి అనేక రంగాల్లో అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. ముఖ్యంగా కాజీపేటలో స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి క్షేత్రాన్ని స్థాపించి భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందించిన వారి సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పలువురు కళాకారులు గురువర్యుల జీవిత విశేషాలను గుర్తుచేసుకుంటూ వారి గొప్పతనాన్ని వివరిస్తూ ప్రత్యేకంగా పాటలు, పద్యాలు, కవితలు ఆలపించారు. తమ గానంతో, కవితా నివాళులతో గురువర్యుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ సభికులను ఆధ్యాత్మిక భావోద్వేగానికి గురిచేశారు. గురువు చేసిన సేవలు, ఆయన జ్ఞానం, భక్తి, ధర్మనిష్ఠ భావితరాలకు స్ఫూర్తిదాయకమని కళాకారులు పేర్కొన్నారు. అనంతరం కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని కూడలి వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రయాణికులకు, ప్రజలకు అన్నప్రసాద వితరణ నారాయణ సేవ చేశారు. గురువర్యుల, జయంతినిపురస్కరించుకుని అన్నదాన సేవ ద్వారా ఆయన సేవాభావాన్ని, మానవతా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాలను ఐనవోలు శారద ఐనవోలు మహతి రాధాకృష్ణశర్మ ఐనవోలు కళ్యాణి సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అనంత కృష్ణశర్మ, ధ్రువంత కృష్ణ శర్మ, అనఘాపుష్పాన్వితా కృష్ణ , కైవల్య శతాక్షి , లక్క రవి, దుర్గం సుధీర్, గంగుల రాజిరెడ్డి, తుమ్మ శ్రీనివాస్, పుల్యాల అరుణ్ రెడ్డి, గొలన కొండ శ్రీనివాస్ ,వీరేందర్ ,మనితేజ, కమటాల చందు, గౌతమ్, రాకేష్, నరేందర్ కుటుంబ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, సేవకులు, భక్తులు, కార్యకర్తల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,గురువు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన అందించిన జ్ఞానం, చూపిన ధర్మమార్గం, స్థాపించిన ఆధ్యాత్మిక క్షేత్రం ఎప్పటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. గురువర్యుల ఆశయాలను కొనసాగిస్తూ దేవాలయ సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. "గురువు వెలిగించిన జ్ఞానజ్యోతి ఎన్నటికీ ఆరిపోదు ఆయన చూపిన ధర్మమార్గం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. "ఈ విధంగా గురుపాదుకా పూజలు, కళాకారుల గాన నివాళులు, మహా అన్నదానంతో బ్రహ్మశ్రీ అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి గారి 64వ జయంతి వేడుకలు భక్తి, సేవాభావం, గురుభక్తి మధ్య ఘనంగా ముగిశాయి.

యాంటీ బయాటిక్ యాంటీ బ్యాక్టీరియల్ రెసిస్టెన్స్ పై అవగాహన



ఎడ్యుకేషన్ కేయు నవంబర్ 14 ప్రభాతవార్త:

చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో బుధవారంనప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాంటీబయాటిక్ నిరోధకత ఔషధాల బాధ్యతాయుత వినియోగం, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు ఫార్మసిస్టుల సామాజిక బాధ్యతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేయూ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ జనపారెడ్డి కృష్ణవేణి మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వైద్యుల సూచన లేకుండా యాంటీబయాటిక్ మందులను ఉపయోగించడం వల్ల యాంటీబయాటిక్ నిరోధకత పెరిగి భవిష్యత్తులో సాధారణ ఇన్ఫెక్షన్లకు కూడా చికిత్స చేయడం కష్టతరమవుతుందని వివరించారు. గౌరవ అతిధి హాజరైన కేయూ ఫార్మసీ ఆచార్యులు ప్రొఫెసర్ సమ్మయ్య మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగశాలల్లో ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నూతన ఔషధాల ఆవిష్కరణకు శాస్త్రీయ పరిశోధన, నిరంతర అధ్యయనం, నిజాయితీతో కూడిన ప్రయోగాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రవీందర్ రెడ్డి, యుగంధర్ , ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , అధ్యాపకులు, ఫార్మసీ విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయం జ్ఞానానికి ద్వారం



ఎడ్యుకేషన్ కేయు నవంబర్ 14 ప్రభాతవార్త :

గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కేయూ సెంట్రల్ లైబ్రరీ ముందు రంగవల్లుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో సుమారు 20 బృందాలు ఉత్సాహంగా పాల్గొని, రంగురంగుల రంగవల్లుల ద్వారా గ్రంథాలయాల ప్రాముఖ్యత, విజ్ఞానం, పఠనాసక్తి, సృజనాత్మకతను ఆకట్టుకునేలా ప్రదర్శించాయి. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిలయాలు మాత్రమే కాకుండా, జ్ఞానాభివృద్ధికి, నిరంతర అభ్యసనానికి మార్గదర్శకాలనే సందేశాన్ని విద్యార్థులు తమ కళాత్మక ప్రదర్శనల ద్వారా చాటిచెప్పారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పఠన సంస్కృతిని పెంపొందించడంతో పాటు గ్రంథాలయాల పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

సెంట్ మేరీస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

హసన్ పర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గల సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ను పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. ముందుగా భారతదేశ మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చాచా నెహ్రూ పిల్లలంటే ఎంతో ఇష్టమని అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని గుర్తు చేశాడు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనుభ్యసిస్తూ ఆదర్శవంతమైన వ్యక్తులను మార్గదర్శకంగా తీసుకొని సమాజంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని సూచించాడు. అనంతరం విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు చెప్పడం ఎంతో ఆహ్లాదకర వాతావరణమును పాఠశాలలో నెలకొల్పారు. ఒక్కరోజు ఉపాధ్యాయులకు వ్యవహరించిన విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డం వెంకటేశ్వర్లు, వెలిగేటి కల్పనా రెడ్డి, బద్రి నారాయణరెడ్డి, ఎలుక రాజు సదానందం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

